ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 24003

ఉదయం ★★

Regd. A 394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి 1 సంచిక 262 · సికిందరాబాద్, 24-6-1961 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అం॥ వరకు
కంటార్టు కాలం అం 1కి 4-00
(100 అం 12 నెలలు 3-00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు 4-00

ఆంధ్రభూమి చందా రేటు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఒరిస్సాకు శ్రీ పట్నాయక్ నాయకత్వాన సప్తసభ్య మంత్రివర్గం

సర్దార్ పటేల్ హాలులో కాంగ్రెసు మంత్రుల ప్రమాణస్వీకారం

నూతన మంత్రి మండలిలో శ్రీ జగన్నాథరావుకు స్థానం

భువనేశ్వర్, జూన్ 23

శ్రీ విజయానంద పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఒరిస్సాలో నూతనకాంగ్రెసు మంత్రివర్గం ఈ వేళ మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేసింది.

ఏడుగురు సభ్యులుగల యీ కాంగ్రెసు మంత్రి వర్గంలో శ్రీ పి. వి. జగన్నాథరావు ఒకరు.

సర్దార్ పటేల్ హాలులో రాష్ట్ర ప్రముఖులు పలువురు సమక్షాన, గవర్నర్ శ్రీ సుక్తాంకర్, యీ నూతన మంత్రులచే అధికార ప్రమాణ స్వీకారం చేయించారు.

నూతన మంత్రి వర్గంలో ఈ క్రిందివారు సభ్యులుగా ఉన్నారు శ్రీ విజయానందపట్నాయక్ (ముఖ్యమంత్రి) శ్రీయుతులు బిరేన్‌మిత్ర, సదాశివ త్రిపాఠీ, నీలమణి రాత్రి, పవిత్ర మోహన్ ప్రధాన్, భాండపారా రాజా శ్రీహరి హరిచందన్ మరద్రాజ భ్రమరబర్ (?) శ్రీ పి. జగన్నాథరావు

ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలో చర్చలు జరిపి, ముఖ్యమంత్రి శ్రీ విజయానందకి ఈ ఉదయమే యిక్కడకు వచ్చి, నూతన మంత్రివర్గం జాబితాను తయారు చేశారు.

రాష్ట్రపతి పాలన ఉపసంహరణ

నూతన మంత్రుల ప్రమాణ స్వీకారముకు ముందు, యీ ఉదయమే రాజ్యాంగంలో 356 శెక్షన్ క్రింద ఏర్పడిన రాష్ట్రపతి పరిపాలనను అంతమొందింపజేస్తూ రాష్ట్రపతి పరిపాలనను అంతమొందింపజేస్తూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధికారప్రకటన యీ ఉదయం వెలువడింది

మంత్రుల శాఖలు

మంత్రుల శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నవి.

శ్రీ పట్నాయక్: ఆర్థిక, పరిశ్రమలు, గనులు, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, పర్యాటకశాఖ, సహకారం, మత్స్యశాఖలు.

శ్రీ బిరేన్‌మిత్ర: రాజకీయ వ్యవహారాలు, సర్వీసులు, సమాజాభివృద్ధి (గ్రామ పంచాయితీ), న్యాయశాఖలు.

శ్రీ నీలమణి రాత్రి: సరఫరా, హోం, వాణిజ్య, కార్మికశాఖలు.

శ్రీ సదాశివత్రిపాఠీ: రెవన్యూ, ఎక్సైజ్, ఆటవీశాఖలు.

శ్రీ పవిత్రమోహన ప్రధాన్: ప్రచారాయం, విద్య గిరిజన, గ్రామీణ సంక్షేమం, డాక్టర్, పి. వి. జగన్నాథరావు: ఆరోగ్య ఏకీకరణ సంపర్క శాఖలు

శ్రీ హరిహరసింగ్ మద్దరాస్: రోడ్లు, భవనాలు రవాణా.

ఎన్నికల సమీక్ష

ఇటీవల జరిగిన ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో, మొత్తం పోల్ అయిన ఓట్లలో కాంగ్రెసుకు 43.2 శాతం పోలయినాయి లోగడ 1957 లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు 33.1 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి.

గణతంత్ర పరిషత్తు బలంపెరిగింది 1957లో 28.6 శాతం ఓటు సంపాదించుకోగా, యీ సారి 22 శాతం ఓటు మాత్రమే వచ్చాయి

ఈ ఎన్నికలలో గణతంత్ర పరిషత్తువద్ద నుంచి 19స్థానాలకు, ప్రజాసోషలిస్టు పార్టీనుంచి 7సీటు, కమ్యూనిస్టులనుంచి 9 స్థానాలు, ఇతరుల నుంచి 8 స్థానాలను కాంగ్రెసు గెల్చుకున్నది. లోగడ గెల్చుకున్న స్థానాలలో నాల్గింటిని గణతంత్ర పరిషత్తులు, ప్రజా సోషలిస్టు పార్టీకి ఐదు, కమ్యూనిస్టులకు నాలుగు, స్వతంత్రులకు నాలుగు స్థానాలను కాంగ్రెసు కోల్పోయింది.

కన్నుత తంతితపాలా మండల సలహా సంఘం తొలి సమావేశం శుక్రవారంనాడు నగరంలో జరిగినప్పుడు తీసిన చిత్రం.

మళ్లీ త్వరలో లావోస్ నాయకుల సమావేశం

సౌపాసౌవాంగ్ ప్రకటన: మిశ్రమ ప్రభుత్వానికి ఫౌమా నాయకుడుగా ఉండాలని సూచన

జూరిచ్, జూన్ 23

నిన్నటితో ముగిసిన లావోస్ నాయకత్వయ సమావేశం విజయవంతమైనదని పథెట్ లావోనాయకుడు ప్రిన్స్ సౌపానావాంగ్ నేడిక్కడ అన్నారు.

విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ సౌపానావాంగ్ ఇంకా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కరించుకోవలసి ఉన్నదని అన్నారు.

ప్రిన్స్‌బౌన్‌ఓమ్, ప్రిన్స్‌సౌవన్నా ఫౌమా, తమ మధ్య ఈసారి లావోస్‌లో సమావేశం జరగగలదని ఆయన అన్నారు.

వీలైనంత తక్కువ వ్యవధిలో మళ్లీ సమావేశం జరగాలి అని ఆయన అన్నారు.

నాయకత్వయ సమావేశం నిన్న ముగుసు ప్రిన్సుల సంతకాలుకల అధికార ప్రకటనను విడుదల చేయటంతో ముగిసినది ముగుసు నాయకులు మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు అంగీకరించారని ప్రకటన తెలిపినది కానిమంత్రివర్గంలో ఎవరెవరు ఉంటారు, దానికి నాయకుడు ఎవరు అనే విషయం తెలపలేదు.

పథెట్ లావో వారిమో మంత్రి వర్గానికి ప్రిన్స్ సౌవన్నఫౌమానాయకత్వం వహించాలని, ఇతర పక్షాలకు సభ్యత్వం ఉండాలని, మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు పూర్వం పార్లమెంటును రద్దుచేయాలని కోరుతున్నది.

జెనీవాలో జరుగుతున్న సమావేశానికి అన్ని పరాలతో కూడిన ఒకే ప్రతినిధి వర్గాన్ని నియమించే పరిస్థితి ప్రతినిధి వర్గాలే సమావేశంలో పాల్గొంటు ఉండాలని నేడు ఉదయం జరిగిన సమావేశంలో ముగుసు నాయకులు అంగీకరించినట్లు నేడొక ప్రకటన వెలువడినది.

తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశ స్థలం మార్పు

న్యూఢిల్లీ, జూన్ 23

ఏనూటమిలోను చేరని రాజ్యాల శిఖరాగ్రసమావేశం బెడ్‌కు బదులు యుగోస్లావియా రాజధాని నగరమైన బెల్గ్రేడ్‌లో జరగలదని నేడిక్కడ అధికారికంగా తెలిసినది,

బెల్గ్రేడ్‌లోవార్తావాహకసౌకర్యాలు ఇతరసౌకర్యాలు బాగుంటాయి గనుకనే సమావేశస్థలంలో ఈ మార్పు జరిగినదట. సమావేశం 1961 సెప్టెంబర్ 1వ తేదీనాడు ప్రారంభమవుతుందన్న విషయం పాఠకులకు విదితమే.

దేశవ్యవహారాల మంత్రితో శ్రీ కరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 23

కాశ్మీర్ సదర్‌రియాసత్ యువరాజ్ కరణ్‌సింగ్ నేడిక్కడ దేశవ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో 90 నిముషాలసేపు చర్చలు జరిపారు

రేపిలుండిబ్లో యువరాజ్ శ్రీ శాస్త్రిని మళ్లీ కలుసుకొంటారని అనుకొంటున్నారు.

యువరాజ్ కరణ్‌సింగ్ తండ్రి మహారాజహరిసింగ్ దివంగతుడు గనుక తత్కారణంగా తలెత్తవలసిన సమస్యలు అధికారాలు గురించి ఆయన దేశవ్యవహారాల మంత్రితో చర్చ జరిపి వుంటారని తెలుస్తున్నది

కట్టుగుడ్డలతో పారిపోతున్న కొందరీకులు

పోర్చుగీసుల దౌర్జన్య ఫలితం

లండన్, జూన్ 23

అంగోలా ఉత్తర సరిహద్దుల మీదుగా పారిపోతున్న వేలాది అఫ్రికన్ల విషయమై జాగ్రత్త తీసికొనేందుకు మిషనరీలు, డాక్టర్లు శ్రద్ధ వహిస్తున్నారు.

అంగోలా-కాంగో సరిహద్దునఉన్న తన ఇంటి నుంచి లండన్‌కు రెవరెండ్ వాల్టర్ పుల్‌బ్రూక్ టేప్ రికార్డు ద్వారా యీ విషయాన్ని తెలియచేశాడు. ఈ కొందరీకులు 40 వేల దాకా ఉన్నట్లు ఆయన చెప్పాడు

ఉత్తర అంగోలాలోని అఫ్రికనను పోర్చుగీసు వారు నిర్దాక్షిణ్యంగా ఏరిపారేస్తున్నారని అంగోలాలోని ఇజెనరలోమిషనరీగా ఉన్న రెవరెండ్ కిఫోర్డ్ జిపార్సన్స్ అన్నాడు.

గ్రామాలను తగులపెడుతూ వ్రజలను హత్య చేస్తున్నట్లు కూడా అతను చెప్పాడు.

కట్టుగుడ్డలతో వారంతా బయలుదేరి వెళ్లారని, కొందరు మూడు వారాలపాటు ఏకధాటిగా నడిచి పోయారనీ అన్నాడు.

నదీ జలాల వివాదం:

కోర్టుకు వెళ్లగలమని జెట్టీ బెదరింపు

బెంగుళూరు, జూన్ 23

కృష్ణా, గోదావరీ జలాలను న్యాయసమ్మతమైన సూత్రాలకు అనుగుణంగా పంపకంచేయని పక్షంలో త్వరలోనే తమ ప్రభుత్వం ఈవివాదాన్ని 1956 సంవత్సరపు అంతర్రాష్ట్ర జలాల వివాదాల చట్టం స్వీకారం ఒకటిబ్యునల్‌కు గాని లేదా రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టుగాని తీసుకొని వెళ్ళగలదని కేంద్రప్రభుత్వానికి స్పష్టంగాచెప్పినదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టీ నేడిక్కడ అన్నారు.

ఒకనది బేసిన్‌లోఉన్న పరివాహక ప్రాంతం, జనభా, సాగులాయికైన భూమి నిష్పత్తిలో నదుల జలాలను పంపిణీ చేయాలని శ్రీ జెట్టీ అన్నారు. గుల్జారీలాల్ నందా నియమించే ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించనప్పటికీ మైసూరు ప్రభుత్వం ఆ సంస్థానికి సంపూర్ణ సహకారం అందజేయగలదని శ్రీ జెట్టీ అన్నారు

కృష్ణా, గోదావరీజలాల వివాదంపై భువనగిరిలో శ్రీ సంజీవరెడ్డి చేసిన ప్రకటనను పరిశీలించి ప్రస్తావిస్తూ శ్రీ జెట్టీ అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని అన్నారు

బొంబాయి, జూన్ 23

ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చిన మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్ వి పటాస్కర్ రాత్రి అహమదాబాద్ ప్రయాణమై వెళ్ళారు.

కచార్ జిల్లా కల్లోల ప్రాంతంగా ప్రకటన

షిలాంగ్, జూన్ 24

కచార్ జిల్లా అంతటినీ నేటి నుంచి మూడు నెలలపాటు కల్లోలిత ప్రాంతంగా ప్రకటిస్తూ గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ నేడు ఉత్తర్వు జారీచేశారు.

సలహాదారులతో కెన్నెడి చర్చలు

వాషింగ్టన్, జూన్ 23

బెర్లిన్, తదితర సమస్యలపై అధ్యక్షుడు కెన్నెడి నేడు అమరికోర్టుతమ దాత్య, రక్షణ సలహాదారులు పార్లమెంటు నాయకులతో సంప్రదింపులు జరిపారు.

కేరళ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానప్రతిపాదన

మాజీ పి. ఎస్. పి. సభ్యుని చర్యను బలపరచటానికి కమ్యూనిస్టుల నిర్ణయం

త్రివేండ్రం, జూన్ 23

శ్రీ పట్టంథానుపిళ్ళై నాయకత్వంలో కేరళలోఅధికారం చేలాయిస్తున్న మంత్రివర్గానికి వ్యతిరేకంగా జూన్ 27 వ తేదీనాడు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించటానికి అనుమతి కోరుతూ నోటీసు ఇచ్చానని ప్రజాసోషలిస్టుపార్టీ నుంచి ఇటీవల బహిష్కరించబడిన సభ్యుడు శ్రీ సి. జి. జనార్దనన్ నేడు అన్నారు.

మొదట్లో శ్రీ జనార్దనన్ పి ఎస్ పి మంత్రులకు వ్యతిరేకంగా మాత్రమే అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించదలచారు, కాని సభా నిబంధనల ప్రకారం మంత్రులపై విడివిడిగా అవిశ్వాస ప్రకటనకు అవకాశం లేదు గనుక ఆయన ఈ కొత్త తీర్మానానికి నోటీసు ఇచ్చారు, అవిశ్వాస తీర్మానప్రతిపాదనకు అనుమతి లభించాలంటే కనీసం 20 మంది సభ్యులు దానిని బలపరచాలి,

కేరళ శాసనసభలో 29 మంది సంఖ్యాబలంకల కమ్యూనిస్టు పార్టీ శ్రీ జనార్దనన్ తీర్మానాన్ని బలపరచటానికి నిరయించినది, పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. కుమారన్ ఈ అవకాశాన్ని వినియోగించుకొని పి ఎస్ పి మంత్రులపై చేయబడిన అవినీతి అరోపణల ప్రస్తావన తీసుకొనిరాగలడని అన్నారు.

న్యాయాక్రుపత్తి

న్యూయార్కు, జూన్ 23

నేటి ప్రారంభ ధర	34.00
నిన్న ముగింపు ధర	34.[illegible]

తూర్పు పాకిస్తాన్‌లో హిందువుల చిత్రవధ

పి. ఎస్. పి. ఢిల్లీశాఖ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 23

ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మతకలహాలలో హిందువుల ప్రాణహాని, ధనాలను కబళించడంకు పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిని ప్రజాసోషలిస్టు పార్టీ ఢిల్లీ శాఖ నేడు ఖండించినది, నెహ్రూ లియాఖత్ అలీ ఒడంబడికను సవరించాలని కూడా కోరినది.

గగనసీమలో ఢీకొన్న విమానాలు

హాగ్, జూన్ 23

లండు జెట్ విమానాలు అకాశంలో ఢీకొని నమదంలో పడి పోయినట్లు రేడియో హెచ్చరల ద్వారా తెలుస్తున్నది వివరాలు ఇంకా తెలియలేదు.

"ప్రపంచ కార్మిక సంస్థ నుంచి దక్షిణాఫ్రికా వైదొలగాలి"

జెనీవా, జూన్ 23

దక్షిణాఫ్రికా అంతర్రాష్ట్రీయ కార్మిక సంస్థలో నుంచి నిష్క్రమించాలని ఆదేశిస్తూ 45వ అంతర్జాతీయ మహాసభ తీర్మానాల సంఘం నేడు ఒక తీర్మానానికిఆమోదించినది బ్రెజీలియా ప్రతినిధిపెట్టిన ఈ తీర్మానానికి భారత ప్రభుత్వం ఒక సవరణ ప్రతిపాదించినది. సవరణతో తీర్మానానికి అనుకూలంగా 44 ఓటు వచ్చాయి 28 దేశాలు తటస్థంగా ఉండిపోయాయి. ఎవ్వరు వ్యతిరేకించలేదు.

ఈ తీర్మానం ఒక పర్యవసానప్రతినిధి సభ పరిశీలనకు వెళుతుంది. మంగళవారం నాడో, బుధవారంనాడో పర్యవసానప్రతినిధి సభ దీనిని పరిశీలించవచ్చు

దక్షిణాఫ్రికా లోని అఫ్రికన్లను అణచివేతనను, హింసకంగానను దెబ్బతీసినటువంటి జాతివివక్షవిధానాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్నందుకు నిరసనగా సంఘం ఈ చర్య తీసుకొన్నది.

ఈ తీర్మానంపై ఓటింగ్ జరుగుతుండగా సమావేశానికి హాజరైన వర్కర్లు, మరియు కార్మికులు ఉప ఆధ్యక్షుడు శ్రీ కేవన్ వర్క్ జ్ఞాపకార్థం నిలబడి నిశ్శబ్దం పాటించారు. ఓటింగ్ సమయంలో గేలరీ తటస్థంగా ఉండిపోయాయి. చర్చలలో వర్కర్లు పాల్గొనదలచుకోలేదని అంతకుముందు సోమవారం చర్చ సమయంలో గేలరీ వాకటించాయి. ఓటింగ్ చేతులెత్తటం ద్వారా జరిగినది. తీర్మానానికి అనుకూలంగా దేశాలు, అన్ని కమ్యూనిస్టు దేశాలు కొన్ని లాటిన్ అమెరికన్ దేశాలు అనుకూలంగా ఓటు వేశారు.

ఓటింగ్ అనంతరం మాట్లాడుతూ ప్రతినిధి ఇ టి ఇ ఎ పాలిటి తీర్మానం ఆమోదించటం తోటి అయిపోలేదు. దక్షిణాఫ్రికా ఉన్న పరిస్థితిని మార్చు కోవటమే చేయటంపేటు లక్ష్యమని అన్నారు

ఓటింగ్‌లో తటస్థంగా ఉండిపోయిన దేశాలు అంతకు ముందు చర్చ సమయంలో ఇటువంటి తీర్మానాన్ని ఆమోదించటను నుకించకపోవటానికి కారణం రిపోర్టు చేయబడినది. దక్షిణాఫ్రికా విధానం కారణంగా ఆ దేశానికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం కనుగొనటానికి ప్రయత్నించటం కూడా ఈ తీర్మానం ఉద్దేశం అని అన్నారు.

ఐక్యరాజ్యసమితి పాలన వ్యవహార సంగీలకసంఘం అధ్యక్షుడుగా శ్రీమా ఎన్నిక

ఐక్యరాజ్యసమితి, జూన్ 23

సమితి పరిపాలన, ఆర్థిక వ్యవహార సలహాదారుల సంఘాధ్యక్షులుగా శ్రీ సి. యస్. రూయిస్ పిలిప్పిన్స్ గా ఎన్నికయ్యారు. ఆయన ఐక్యరాజ్యసమితి శాశ్వత ప్రతినిధిగా ఉన్న విషయం పాఠకులకు విదితమే. ఈ సంఘం కార్యదర్శి శ్రీ బి జి సిటరాంగ్

పంచాంగం

శనివారం

24, జూన్ 1961

శ్రీ ప్లవ సంవత్సర నిజజ్యేష్ఠ శుద్ధ ఏకాదశి రాత్రి 8.42 వరకు స్వాతి రాత్రి 12-28 వరకు. వర్జ్యం ఉదయం 5-57 మొదలు 7-34 వరకు.

వ్యాపారస్తులకు: వెండి బంగారాలుతేజి, వస్త్రినూలు తేజి, కొబ్బరి బెల్లం, చింతపండు పసుపు తేజ మిర్చి నిలకడ ధాన్యాలు అవరాలు మార్పులుండవు.

రైతులకు:- భూములు దున్నుటకు పశువులు కొనుటకు, ఎత్తువల్లములు సరిచేయుటకు సహాయం పొందుటకు మంచిది.

మంచి చెడలు:- సిరాస్తి లావాదేవీలకూ, ప్రయాణాలకు ఉద్యోగ ప్రయత్నాలకు, అధికార సహాయం పొందుటకు, భాగస్తులతోసంప్రదించుటకు, పుణ్యకార్యాలకు, పెద్దల ఆశీర్వచనములు పొందుటకు మంచిది ఇతరులకు హామీలుండుటకు, డబ్బు లావాదేవీలకు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు:- 6-8-3

ఆంధ్ర భూమి

శనివారం, 24 జూన్ 1961

రాకుమారుల రాజీ

లావోస్ సమస్యా పరిష్కారానికి రెండువారాలుగా జెనీవాలో సమాలోచనలు సాగిస్తున్న పధ్నాలుగు రాజ్యాలు ఒక సమాధానానికి రాలేక పోయినా, లావోస్‌లోని మూడు వర్గాల అధినేతలు దేశంలో ఏకప్రభుత్వ స్థాపనకు అంగీకారానికి రావడం శుభసూచకము; సంతోషకరము మొదట లావోస్ రాజు ప్రధాన మంత్రిగా మిశ్రమ ప్రభుత్వం ఏర్పడాలన్న ప్రతిపాదన తటస్థ నాయకునకూ, పాథెట్‌లావో నాయకునకూ అంగీకారం కానందువల్ల, ప్రధాన మంత్రి ఎవరన్న సమస్యను వదలి జాతీయ మంత్రిమండలి నిర్మాణంపై ముగ్గురు రాకుమారులు సమాధాన పడ్డారు. జూరిచ్‌లో ఇంకా జరుగుతూవున్న రాకుమారుల సంప్రతింపులు తటస్థ, సమైక్య లావోస్ స్థాపనకు దోహదం చేయగలవన్న ఆశను కల్పిస్తున్నవి. రాకుమారుల తగాదాలవల్ల, లావోస్ అంతరంగిక వ్యవహారాలు, అంతర్జాతీయ సమస్యలుగా పరిణమించి విదేశాల జోక్యానికి అవకాశం కల్పిస్తున్నవి. లావోస్ భవిష్యత్తును గురించి, అంతర్జాతీయ ప్రతిపత్తిని గురించి పధ్నాలుగు రాజ్యాల ప్రతినిధులు జెనీవాలో సమావేశమై చర్చించడం లావోస్ ప్రజలకుగాని, పాలకులకుగాని గౌరవ ప్రదంకాదు. లావోస్ తాటస్థ్యాన్నికాపాడే బాధ్యత రష్యా' అమెరికాలకు అప్పగించడం కూడా గౌరవ ప్రదంగా లేదు.

జూరిచ్ సంప్రతింపులలో పాల్గొంటున్న రాకుమారులు ముగురూ వారి బాధ్యతలను, విధులను గుర్తించినట్లు కన్పిస్తున్నది. ప్రభుత్వ విధానాలపై, లక్ష్యంపై అంగీకారం కుదిరితే ఎవరు ప్రధాన మంత్రిగావుండాలి? మంత్రి మండలిలో ఏ పక్షంనుంచి ఎందరుండాలి? అన్నవి ప్రధాన సమస్యలు. జాతీయ సమైక్య ప్రభుత్వ స్థాపనకు మూడు పక్షాల వారు అంగీకరించినట్లు అధికార ప్రకటన వెల్లడించింది. ఈ ప్రభుత్వాన్ని జాతీయ శాసన సభతో నిమిత్తం లేక, లావోస్ రాజు ఒక ప్రత్యేక పద్ధతిలో నియమిస్తారనే ఈ ప్రకటన స్పష్టంచేసింది. ప్రభుత్వ స్థాపనకు సంబంధించిన రెండు ప్రధాన విషయాలపై అంగీకారం కుదిరింది. ముఖ్యమైన మరొక విషయం మీద కూడా జూరిచ్ సమావేశంలో అంగీకారం కుదిరింది. నూతన ప్రభుత్వం యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా అమలు జరిగేటట్లు చూడాలి. దేశం అంతటా శాంతిని నెలకొల్పాలి. నూతన ప్రభుత్వం ఏర్పడి ప్రభుత్వం ఈ బాధ్యతలన్నింటినీ తృప్తికరంగా నిర్వర్తించితే లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికిగాని, జెనీవాలోని పధ్నాలుగు దేశాల సమావేశానికిగాని కార్యక్రమం వుండదు. వాటి అవసరం తీరిపోతుంది.

పదచ్యుతుడైన తటస్థ ప్రధాన మంత్రి సౌవన్న ఫౌమా ప్రతిబంధకాలు కల్పించక, పూర్తిగా తటస్థంగానే వ్యవహరించితే లావోస్ సమస్యకు తృప్తికరమైన, స్థిరమైన పరిష్కారం లభిస్తుంది. ఆయనా, ఆయన సవతి సోదరుడు లావోస్ భవిష్యత్తును ప్రధానంగా భావించి ప్రవర్తించితే అన్ని విషయాల మీదా లావోస్ ప్రధానమంత్రి బౌన్‌ఓమ్‌తో రాజీ కుదరడం అసాధ్యం గాదు. ప్రభుత్వ నిర్మాణ సందర్భంలో, మంత్రుల నియామకం విషయంలో పాథెట్‌లావో, తటస్థ లావోస్ నాయకులు పేచీలు పెట్టకపోతే మా సొంతం లోగానే తటస్థ, సమైక్య లావోస్ రూపొందగలదు. తూర్పు పశ్చిమ రాజ్యాలు లావోస్ ప్రతిపత్తిని గురించి చర్చించడం మాని లావోస్ సత్వర సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం చేయడం పై ఆలోచనలను కేంద్రీకరించడం వాంఛనీయము.

ఒరిస్సా కొత్త మంత్రివర్గం

ఒరిస్సా ఎన్నికల్లో కాంగ్రెసు పక్ష "అపూర్వ" విజయానికి కారకుడు, బాధ్యుడు అయిన శ్రీ విజయానంద పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఏకపక్ష మంత్రివర్గం ఏర్పడింది. శ్రీ పట్నాయక్ సాహసికుడు; సమర్థుడు. ఒరిస్సాకు భారతీయ పారిశ్రామిక పటంపై స్థానం కల్పించిన దక్షుడు. శ్రీ పట్నాయక్ మొన్నటి ఎన్నికల్లో సాధించిన విజయం ఆశ్చర్యకరమైనది. అందువల్ల ప్రతిపక్షాలవారు ఒరిస్సా కాంగ్రెసుపై ఆరోపణలు చేయడం సహజం. కాంగ్రెసువాదులు కొందరు కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడానికి ప్రత్యక్షంగానూ. పరోక్షంగానూ కృషిచేశారు. అట్టి వారిలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ ఒకరు కావడం శోచనీయం.

ఎన్నికల్లో కాంగ్రెసుకు ఖచ్చితమైన సంఖ్యాబలం రాదని రాష్ట్రంలో పర్యటించిన అన్ని ప్రముఖ పత్రికల విలేకరులు, డాక్టర్ మెహతాబ్ కూడా ప్రకటించారు. వీరి అంచనాలు తారుమారైనవి. శ్రీ పట్నాయక్ ఒరిస్సా అగ్రనాయకులు సాధించలేకపోయిన సుస్థిరమంత్రి వర్గాన్ని సాధించారు. ఒరిస్సాను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా రూపొందించాలనే పట్టుదలతో శ్రీ పట్నాయక్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించారు. తన విధులను, తన బాధ్యతలను, తన ధర్మాన్ని, తన సామర్థ్యాన్ని తెలుసుకున్న కొద్ది మంది కాంగ్రెసు నాయకులలో శ్రీ పట్నాయక్ ఒకరు. ప్రమాణంచేసి, ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి పూర్వమే మంత్రుల వ్యవహారానికు కొన్ని నియమాలను సూచించారు.

శ్రీ పట్నాయక్ బాధ్యత గురుతరమైనది. ఒరిస్సా ప్రజలు ఆయన నాయకత్వంలో విశ్వాసం వుంచి కాంగ్రెసుకు రాజ్యాధికారాన్ని దఖలు పరిచారు. వచ్చే ఆయిదు సంవత్సరాల్లోనూ శ్రీ పట్నాయక్ మంత్రి వర్గం రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంపైనే ఒరిస్సా ప్రజల, ఒరిస్సాలో కాంగ్రెసు భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఒరిస్సాలో ప్రజల జీవన ప్రమాణం సంశ్లిష్ట రాష్ట్రాల్లోకంటే తక్కువగా వుంటున్నది. ఒరిస్సాలోని ఆంధ్రుల స్థితి ఆ రాష్ట్రం ఏర్పడినప్పట్నుంచి కూడా చాలా అసంతృప్తికరంగా వుంటున్నది. రాష్ట్ర నిర్మాణం అప్పుడే బరంపురంలాంటి తెలుగు పట్నాలు పర్లాకిమిడీలాంటి తెలుగు ప్రాంతాలు ఒరిస్సాలో కలవడం జరిగింది. ప్రజల అభిమతం ప్రకారంగాని, జనాబా భాషను బటిగాని ఈ కలిపివేత జరగలేదు, పాతిక సంవత్సరాల క్రితం జరిగిన అన్యాయాన్ని సర్దుబాటు చేయవలసిన బాధ్యత శ్రీ పట్నాయక్‌పైవుంది. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య సహకారం, సామరస్యం పెంపొందడం రెండు రాష్ట్రాలకూ అవసరం.

ఒరిస్సా కొత్త ముఖ్యమంత్రి రాష్ట్రశ్రేయస్సుకే ప్రాధాన్యం ఇచ్చినా, రెండు రాష్ట్రాల అభివృద్ధికి అవసరమైన జలాల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణం శీఘ్రంగా పూర్తికావడానికి దోహదం చేయగలరని ఆశిస్తున్నాము.

స్వతంత్ర భారతంలో సరికొత్త దాస్యం

—:(o):—

కాంగ్రెసు విధానాలపై ఆచార్యరంగా విమర్శ

నిడుబ్రోలు, జూన్ 23

"న్యాయమైన హక్కులను కాపాడుకుంటు ఆత్మగౌరవాన్ని నిలబెట్టు కోవడానికి స్వతంత్ర పార్టికి ఓటు ఇవ్వటమో లేక ఆత్మగౌరవానికి తిలోదకాలర్పించుకుని కాంగ్రెసుకు అధికారాన్ని హస్తగతం జేసి బానిసలుగా మనటమో రాబోవు ఎన్నికల్లో ప్రజలు నిర్ధారణ చేసుకోవా"లని స్వతంత్ర పార్టి అధ్యక్షుడు ఆచార్యరంగా పొన్నూరులో జరిగిన బహిరంగ సభలో హెచ్చరించారు.

1955లో ఆంధ్రలో జరిగిన మధ్యంతర ఎన్నికల కమ్యూనిస్టుల ప్రణాళికకూ ఈ రోజు కాంగ్రెసు పలికిస్తున్న సిద్ధాంతాలకూ ఏమీ తేడా లేదనీ, గాంధీజీ సిద్ధాంతాలకు విరుద్ధమూ భారత్ సంప్రదాయానికి వ్యతిరేకమూ ఐన, నెహ్రూ సిద్ధాంతం నుంచి ప్రజలను రక్షించటానికి స్వతంత్ర పార్టి ఏర్పడిందనీ అన్నారు.

ఆధార రహితంగానూ బాధ్యతా రహితంగానూ స్వతంత్ర పార్టి పై దూషణ జరిపి విమర్శకులను ఈ పార్టిలో లోపాల్ని ఎత్తి చూపమని ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్ర పార్టి కార్యదర్శి శ్రీ వనువుపేటి కోటిశ్వరరావు కోరారు.

కమ్యూనిస్టుల నుండి దేశాన్ని రక్షించటానికి 1955 ఎన్నికలలో తాము మిగతా ప్రజాస్వామ్య పక్షాలతో చేతులు కలపవలసి వచ్చిందనీ కమ్యూనిస్టు సిద్ధాంతమైన సోషలిజాన్ని సాధించి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఆత్మగౌరవాన్ని నెహ్రూ ఖూనీ చేయదలచి నప్పుడు దేశ రక్షణ కై తాము కాంగ్రెసు నుంచి బయటకు వచ్చి వేశామనీ గుంటూరు జిల్లా స్వతంత్ర పార్టి అధ్యక్షుడు శ్రీ జె. చంద్రమౌళి అన్నారు.

కాంగ్రెసు వర్తకాన్ని, పరిశ్రమల్ని జాతీయంచేసి అధికనష్టాలను తెచ్చిందని అఖిల వర్తక సంఘ కార్యదర్శి శ్రీ కె రోశయ్య ఆరోపించారు.

భారత దేశ రైతు కూలీల అభివృద్ధికై తాను పార్టిలు మారానేగానీ పదవికోసం కాదని, తనపై వచ్చిన దుష్ప్రచారానికి ఆచార్యరంగా సమాధాన మిచ్చారు. రైతుల క్షేమానికే తను 1951లో కిసాన్ లోక్ పార్టి స్థాపించాననీ, 1952 ఎన్నికలదుష్ప్రకమ్యూనిస్టుల నుండి దేశాన్ని రక్షించటానికి 1955ఎన్నికలలో కాంగ్రెసుతో పొత్తు కుదుర్చుకోవ వలసి వచ్చిందనీ అన్నారు.

సహకార పేద్దవినియోగానికి 1958లో తానొక్కడే వ్యతిరేకనని, నాగపూరుతీర్మానానికిముందుఈనినాదానికి వ్యతిరేకంగా 108 మంది శాసనసభ, లోక్ సభ సభ్యులు సంతకాలు చేస్తామన్నారని అన్నారు. కాని నాగపూరులో సహకార పేద్ద తీర్మానాన్ని కాంగ్రెసు అంగీకరించేటప్పటికి తాను కాంగ్రెసు నుండి తిరిగి బయటకు నడవటం మినహా గత్యంతరం లేక పోయిందనీ సమయానికి రాజాజీ స్వతంత్ర పార్టి స్థాపించి దారి చూపారనీ అన్నారు.

అధికారం చేపటటానికి అవకాశాలున్నా, తాను లక్ష్యసిద్ధికి ప్రాముఖ్యాన్నిచ్చి కాంగ్రెసు నుంచి వైదొలగాననీ ఆచార్యరంగా వివరించారు.

నగర పార్టి కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

రెండవ వేతనాల సంఘ శిఫారసులను ఆమోదించాలి

—:(o):—

రైల్వేమెన్స్ ఫెడరేషన్ తీర్మానం

త్రివేండ్రం, జూన్ 23

రెండవ వేతనాల సంఘం శిఫారసులను ఆమోదించి, ప్రస్తుతమున్న శాసనాలను పూర్తిగా అమలుచేస్తే యజమాని కార్మిక సంబంధాలలో సామరస్యం ఏర్పడగలదని అఖిలభారత రైల్వే మెన్స్ ఫెడరేషన్ నిన్న తీర్మానించింది.

ప్రభుత్వం తలపెట్టిన బిలు అభ్యుదయ నిరోధక మైందనీ, దానిని ఉపసంహరించు కోవాలని కూడా తీర్మానించారు.

సమ్మెలను నిషేధించడానికి తలపెట్టిన ప్రభుత్వబిలు కార్మికోద్యమానికి భంగకరమన్నారు.

ప్రస్తుతం ఉన్న కార్మిక శాసనాలను యీ బిలు బాగుచేయడానికి బదులు, ప్రభుత్వరంగంలో కార్మికులకు యాజమాన్యానికి మధ్య వైషమ్యాలను పెంపొందిస్తున్నదన్నారు.

వ్యవసాయరంగంలో ఉన్న సూత్రాలనే ప్రభుత్వ రంగంలో కూడా వర్తింపచేయాలన్నారు. ఈసూత్రాన్ని మార్చవలసిన అవసరంపై సంతృప్తికర సమాధానం ఏమీ ఇవ్వనందుకు విమర్శించారు.

భివాండీ శాఖ ఉపాధ్యక్షుడు. శాసన సభ్యుడు అయిన శ్రీ బాసవన్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు

ఇటీవలి కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను గురించి యీవారం విడి పరిశీలిస్తారు.

పారితోషికం వేతనం కాదు

బొంబాయి హైకోర్టు తీర్పు

బొంబాయి, జూన్ 23

మధ్యవర్తి పరిష్కారంగా కార్మికులకు యివ్వదగు పారితోషికం (గ్రాట్యూటీ) వేతనాల వెలింపు చటంలో నిర్వచించిన వేతనం కానేరదని బొంబాయి ప్రధానన్యాయమూర్తి నిన్న రూలింగ్ యిచ్చారు అందువల్ల గ్రాట్యూటీ రాబటిందుకు సంబంధించిన కేసులను పరిష్కరించే అధికారం వేతనాల వెల్లింపు కమిషనర్‌కు లేదనివారు అభిప్రాయపడ్డారు, నిలిచిపోయిన "బొంబాయి క్రానికల్" యజమానులు గావించుకున్న అపీలుపై హైకోర్టుపై విధంగా తీర్పు యిచ్చింది. ఐతే ఒక అవార్డు క్రింద వంక్రమించిన అధికారాలు హక్కులకు మాత్రం కాలదోషం పట్టదని హైకోర్టు స్పష్టపరచింది.

అంగోలాలో తిరిగి తిరుగుబాటు

ఒక ప్రముఖ ఆఫ్రికన్, ఇద్దరుతెల్లవారి మరణం.

లువాండా, జూన్ 23

కాఫీ వంటకోతలతో పాటే, పోర్చుగీస్ సైనిక దళాల దిగుమతితో ఉత్తర అంగోలాలో మళ్ళీ తిరుగుబాటు చర్యలు ప్రారంభ మైనట్టు మొన్న తెలియ వచ్చింది.

ఆటవల అంబ్రిజ్‌లో తిరుగుబాటు దారు మెషిన్ తుపాకులూ, రైఫిళ్ళూ ఉపయోగించి అల్లరు చేసినట్లువార్త.

కమాగ్జిలో వద్ద తిరుగుబాటు దారను ఎదిరించిన ఒక ప్రముఖ ఆఫ్రికన్ తుపాకి కాల్పుల వల్ల మరణించాడు.

అన్యాయంగా ఒక ఆఫ్రికన్‌ను కాల్చి చంపిన నేరానికి ఒక తెల జాతివాడిని నిర్బంధించి యజిజిల్లా అధికారులకు అప్పగించట జరిగింది.

తిరుగుబాటు దారులవల్ల పాన్ పాల్వుడార్ ప్రాంతాన్ని ఖాళీ చేసి తిరిగి వెళ్ళిన బాలా మంది ఆఫ్రికన్లు నిన్న తిరిగివ స్తున్నట్లు తెలిస్తోంది.

కార్మోనా, నిగాగి మధ్య రహదారిలో ఒక లారీపై తిరుగు బాటుదార్లు దాడి చేయటం వల్ల ఇద్దరు తెల్లజాతి వారు మరణించారు.

విజయానంద పట్నాయక్ జీవిత సంగ్రహం

భువనేశ్వర్, జూన్ 23

ఒరిస్సాలో ఇంతవరకు ముఖ్యమంత్రులైన వారందరిలో వయస్సులో పిన్న. 1916 మార్చి 5 న న్యాయశాస్త్రధారి అయిన శ్రీ లక్ష్మీనారాయణ్ పట్నాయక్‌కు జన్మించిన వారిలో మూడవవారు.

మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయి, కటక్‌లోని రావెన్షా కళాశాలలో చేరారు. మొదటి నుంచీ సాహసికుడు కావటంవల్ల వైమానిక శాఖలోచేరి, ప్రసిద్ధ విమానచోదకుడైనాడు. క్విట్ ఇండియా ఉద్యమంరోజులలో జయప్రకాష్, అరుణ ఆసఫాలీలతో కలిసి రహస్య ఉద్యమాన్ని నడిపించారు. చివరకు ఫిరోజ్‌పూర్ జైల్‌లో 30నెలలు గడిపి విడుదలయినారు.

ఇండోనేషియా స్వాతంత్ర్యపోరాటంలో ఇండోనేషియా మాజీ ప్రధాని శ్రీ సుల్తాన్‌పాయర్‌ను విమానంలో ఢిల్లీకి చేరవేశారు పాయర్‌ను దచ్చివారు అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో రహస్యంగా యీ పని చేయగలిగారు.

ఒరిస్సాకు తిరిగి వచ్చినతరువాత, రాష్ట్రంలో ఎరిశ్శమలను నెలకొల్పటంలో నిమగ్నులయి, అగ్నేయాసియాలో కల్లా పెద్దదైన గొట్టాల ఫ్యాక్టరీని నెలకొల్పారు.

కాంగ్రెస్ గణతంత్ర పరిషత్తు మిశ్రమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వారానికి నాయకత్వం వహించారు. 1961 ఫిబ్రవరి 18 న ఒరిస్సా శాసనసభకు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. తరువాత ఒక వారానికే మంత్రి వర్గం ఏర్పడనైంది.

1952, 1957 ఎన్నికలలోకూడా శాసనసభకు ఎన్నికైనారు.

అకాలీదళ నాయకులకు ప్రధాని నెహ్రూ జవాబు

అమృత్‌సర్, జూన్ 23

ప్రధాని శ్రీ నెహ్రూ వద్దనుండి అకాలీదళ నాయకులైన మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్‌లకు నిన్న సాయంత్రం వారి లేఖలకు జవాబులు వచ్చినవి

ఈ నెల 27 న ఈలేఖల పై అకాలీదళ కార్యవర్గం చర్చించ నున్నందున ఈ లేఖాంశాలను అప్పుడే బయట పెటడానికి అకాలీదళం వారు నిరాకరించి నట్లు తెలియవస్తుంది.

చేనేత సహకారోద్యమం

శ్రీ సోమప్ప ప్రకటనపై శ్రీ ప్రగడ కోటయ్య విమర్శ

నిడుబ్రోలు, జూన్ 23

"ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రారు యేటేటా జారీచేస్తున్న ఆడిటు రిపోర్టులను పరిశీలిస్తే ఆంధ్రదేశ చేనేత సహకారసంఘం పరిపతులు పంతృపికరంగా వున్నదీ, లేనిదీ స్పష్టపడిపోతుంది. అదే విధంగా శ్రీ సోమప్ప మొదటినుండి అధ్యక్షుడుగావున్న అఖిలభారత చేనేత వస్త్ర విక్రయసహకారసంఘం (బొంబాయి) ఆడిట్ రిపోర్టులను పరిశీలిస్తే ఆయన బండారం బయటపడిపోతుంది. కేంద్ర చేనేత సహకారసంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి, ఆ సంఘంలో పెటిన లక్షలకొలది వాటాధనం హరించిపోయిందని, ఆ సంఘానికిచ్చిన సహాయము వ్యక్తుల ప్రయోజనం కొరకు దుర్వినియోగం చేయబడిందన్న కారణముతో ఆ సంఘానికి ఋణం యివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిరాకరించింది. ఇప్పటికి ఆ సంఘం పరిపతులు సరిగాలేవని బెట్స్టనయిల్ కమీషనరు మొదలుకొని ఇండియా ప్రభుత్వం వరకు చెప్పతూనే వున్నారు."

అయన ఈ ప్రకటనలో యింకా యిలా అన్నారు.

ఆంధ్ర, హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాల విలీనీకరణ పనుకత్తెట్టి, ఆంధ్ర చేనేత సహకారోద్యమముపై దౌర్జన్యం ప్రయత్నించిన శ్రీ మాచాని సోమప్ప చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య పై ప్రకటన చేశారు.

ఆంధ్ర హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాల విలీనీకరణను గూర్చి అయన యీ స్వకటనలో ఇంకా ఇలా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అంతటికి ఒకే కేంద్ర చేనేత సహకార సంఘం కావాలనే వాదనకు, ఆంధ్ర, హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాలను కలపాలనేదానికి బాల తేడావుంది.

ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించిన ఒకే సహకారసంఘాల చట్టము ఒమలులోకి వస్తేతప్ప ఆంధ్ర ప్రదేశ్ అంతటికి ఒకే కేంద్ర చేనేత సహకార సంఘాన్ని యేర్పాటుచేయటం చటరీత్యా సాధ్యంకాదు. ఆంధ్ర, హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘాలను కలపాలన్నప్పుడు- యీ రెండుసంఘాల నికరమైన ఆస్తి అప్పుల జాబితాలను తయారుచేసి, పరిశీలించాలి. ఇందులో యే ఒక్క సంఘం కాలూకు అస్తియైనా దాని అప్పులకు పరిపోనవ్వదు, అనప్పుడు యే విధంగా భర్తీచేయాలి— ఈ సమస్యను ప్రభుత్వం ముందుగా పరిష్కరించాలి. అసలు హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం కాలూకు అసి అప్పులు పూర్వం హైదరాబాదు నుండి విడిపోయిన, మహారాష్ట్ర, మైసూరు ప్రాంతాలకు కొందినంత వరకు పంచియివ్వడం జరగలేదు. ముందు అది జరగాలి. ఆ అనంతరం హైద్రాబాదు (తెలంగాణా) సంఘం కాలూకు నికరమైన అస్తి, అప్పులు తేల్చాలి. రిజర్వుబ్యాంకు యింతకుముందే చెప్పివున్నట్లు ఆ సంఘానికి 15 లక్షల రూపాయిల వరకు సహాయం వుంది. ఆ సహాయాన్ని ప్రభుత్వం రద్దుచేయనున్నదా, లేదా దానిని పొడిగించడానికి ప్రభుత్వం విరాళం యివ్వనున్నదా అన్న విషయం స్పష్టపరచాలి.

అప్పుడు ఆ సమాచారమును రెండు కేంద్ర సహకార సంఘాల జనరల్ బాడీల పరిశీలనకు పంపాలి ఇది చటరీత్యా జరగవలసిన కార్యక్రమము. అంత జరిగినప్పటికి రెండు సంఘాలను కలిపి, ఒక సంఘంగా నమోదుచేయిడానికి ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించిన ఒకే సహకార సంఘాలచట్టం వుండాలి. ఈ చట్టం యెప్పటికి రాగలదో యెవరికి తెలియదు. ఈ విధానం సాధ్యంకాదని ప్రభుత్వం అభిప్రాయపడితే, నష్టంతో పని చేస్తున్న సంఘాన్నిరద్దుచేసి, నష్టంలేకుండా వున్నసంఘంకాలూకు సరిహద్దులను రాష్ట్రమంతటికి వర్తింపజేయాలి. అప్పుడుకూడా రాష్ట్రమంతటికి వర్తించిన సహకార సంఘాల చటం వుండాలి.

మరొకసమస్య ముందుగా పరిష్కరించబడవలసి వుంది ఈ కేంద్ర చేనేత సహకార సంఘానికి అప్పుపెటి రాష్ట్ర సహకారబ్యాంకుల విలీనీకరణ జరగాలి. ఇది ఇంతవరకు జరగలేదు. అదెప్పుడు జరుగుతుందో తెలియదు.

ఇన్ని సమస్యలు మన ముందుండగా, ఆంధ్ర, హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘాల విలీనీకరణ వెంటనే జరగాలనిచెప్పడం విషయపరిజ్ఞానం లేకపోవడం అని అనుకోవలసి వస్తున్నది.

ఆంధ్ర చేనేత వాయకులకున్న అధికారం పోతుందన్న భ్రమతో విలీనీకరణను వ్యతిరేకిస్తున్నారని చెప్పబూపడం వెర్రితనం

జనవాణి

సాంకేతిక కళాశాలలో ప్రవేశార్హత

అయ్యా!

వృత్తి కళాశాలలో ప్రవేశానికి ఇంటర్వ్యూ పద్ధతికి స్వస్తి చెప్పి విద్యార్థి పరీక్షలలో తెచ్చుకొనిన మార్కులనుబటియే సెలెక్టు చేసికొనవద్దని ప్రవేశ పెట్టినందుకు విద్యార్థి లోకం హర్షించింది. కాని ఈపద్ధతిని ప్రవేశపెటుటయందు హఠాత్తుగా ఈ సంవత్సరమునుండి మెడికల్ కాలేజీలలో ప్రవేశమునకు దరఖాస్తు చేసుకొనుటకై ప్రీ యూనివర్సిటీ లేక ఇంటర్ మీడియట్ పరీక్షలలో మూడు భాగములు ఒకేసారి ఉత్తీర్ణులైనవారే అర్హులని నిర్ణయించుట బాలమందికి గొడలిపెటుగా నున్నది లోగడ సుమారు 10 సంవత్సరముల నుండి పాఠులన్నియు ఒకేసారి కాక విడివిడిగా ఉత్తీర్ణులైనప్పటికి సైన్సు సబ్జక్టులలో విద్యార్థి తెచ్చుకొను మార్కులను బటియే సెలెక్షను జరుగుచున్నది అందుచేత వృత్తి కళాశాలలో ప్రవేశము కోరు విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకొనుటకు, విడివిడిగా ఉత్తీర్ణులగుచున్నారు ఈ సంవత్సరం అట్టివారి సంఖ్య వందలలో నున్నది ప్రభుత్వం వారిపై కొత్త నిర్బంధంవల్ల వీరికి వృత్తి కళాశాలలో ప్రవేశార్హత పోయినది. కళాశాలలో ప్రవేశించ బోవు తరుణమున హఠాత్తుగా ఈ పద్ధతి ప్రవేశపెట్టుటచే వందలకొలది విద్యార్థులకు నష్టము కలిగినది. ఇరితేకాక లోగడ ఎస్. సి. సి. మొదలగు అదనపు యోగ్యతలు కలిగిన విద్యార్థులకు కొన్ని మార్కులు కలుపుటకూడ జరిగేదిది అందుచే చదువునకు భంగము కలుగు చున్నప్పటికి విద్యార్థులు ఎస్. సి. సి. మొదలగు వాని కొరకు తమ కాలమును కొంత వెచ్చించవలసి వచ్చుచుండెడిది. ఇప్పుడు వానికి ప్రాధాన్యత తీసి వేయుటచే అటి విద్యార్థుల శ్రమ అంతయు వృధాయయిపోయినది ఒకేసారి అన్ని భాగములు ఉత్తీర్ణులైనవారికి కొంత భేదము చూపెటవచ్చు. కాని అట్టి వారు ప్రవేశమునకే అనర్హులనుట అన్యాయము. ఇంతేకాక కొత్తపద్ధతి వలని ఒక విద్యార్థి హృదయ పరీక్షయందు [illegible] రెండవసారి మొత్తమన్నిగడుంటి [illegible] ప్యాసైనచో వృత్తి కళాశాలలోప్రవేశమున కర్హత పొందుచున్నాడు

కాన ఇంటర్వ్యూ పద్ధతి తీసివేసి విద్యార్థుల మార్కులకే ప్రాధాన్యత నిచ్చుటద్వారా వ్యాయము కలిగించిన ప్రభుత్వము పై విషయములు దృష్టియందుంచుకొని కనీసము ఇంతవరకుపార్టులు విడివిడిగా నుత్తీర్ణులయిన విద్యార్థులకు వృత్తి కళాశాలలో ప్రవేశార్హత కల్పించుట న్యాయసమ్మతము. దరఖాస్తు గిడువు సమీపించింది కనక వెంటనే అనుకూలమైన ఉత్తరువు లిచ్చించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచున్నాను.

రేవల్లి మాలింపాటి ధర్మారావు

* * *

తెనాలి పార్లమెంటు సీటు

అయ్యా!

ఇటీవల పొన్నూరు రహదారి బంగాళాలో తెనాలి పారమెంటు నియోజక వరములోని అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశమై, తెనాలి పారమెంటు అభ్యర్థి విషయమైనమాలోచనలు జరిపారు. బాపటలాకా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగానేనుపాల్గొన్నాను. శ్రీ కళ్లూరి చంద్రమౌళి శాసనసభ్యులు శ్రీ మంతెన వెంకట్రాజు జిలా, తాలూకా కాంగ్రెస్‌కు చెందిన కొందరు కార్యకర్తలు పాల్గొన్నారు. యువకులు, 42 ఆగస్టు ఉద్యమంలో విద్యార్థిగా ఉంటూ పాలొని, అరెస్టయినవారు గుంటూరు జిలా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అయిన శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావును తెనాలి లోకసభ సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగా నిరయించవలసిందిగాకోరినట్లుపత్రికలు ప్రచురించాయి, ఈ వార్తను చూచి "విస్తు" పోవలసిన అవసరం ఏ కాంగ్రెస్‌కార్యకర్తకూ ఉండవలసిన పనిలేదు. సమావేశ మన్నప్పుడు ప్రతికార్యకర్త కొన్ని కారణాలవల్ల హాజరుకాలేక పోవచ్చును. "ఒక ప్రత్యేక కార్యకర్త" హాజరు కాలేక పోయినంత మాత్రానఅదిసమావేశమే కాదనడం పొరం.

ఈ నెల 16న తెనాలి లోకసభ నియోజక వరములోని పరుచూరు నియోజక వర్గానికి విచ్చేసిన కాంగ్రెస్ పరిశీలకులు శ్రీయుతులుఅనంనంజీవరెడ్డి, చంగల్వ రామాయాయుల సమక్షాన 7 నియోజక వరాలకుగాను 4 నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న బాపట తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరుపబడి, ఈ లోకసభ సీటుకు శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాదరావునే, కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించమని కాంగ్రెసును కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించాము.

కాన లోగడ ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ రావిపాటి అంజనేయులు చేసిన విమర్శకు నిన్నపరుచూరులో జరిగిన బాపట తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల నిరయమే సమాధానము.

షేకనబీ సాహెబ్

* * *

నానాటికి పెరుగుతున్న జూదగాళ్ల నిర్మూలన

అయ్యా!

వంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా, పటంచెర్వు బాకులోని తిల్లాపురం గ్రామంలోజూదగాళ్లసంఖ్య నానాటికి పెరుగుతూనే ఉన్నది.

ఈ గ్రామములో గత సంవత్సరం జూదరులని రెండు పార్టీలే ఉండేవి. కాని ఈ సంవత్

రాష్ట్రంలో సిమెంటు బొగ్గు కొరత

—:(o):—

కంపెనీల స్తబ్దత, ప్రభుత్వ నిర్లక్ష్యం పై శ్రీ యల్లమందా రెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23

"రాష్ట్రంలో సిమెంటు కొరత అధికంగా వున్న ఈ రోజుల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు ఎందుకు తగినంత సిమెంటు ఉత్పత్తి చేయటం లేదో అర్థం కావటం లేదు" అని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ గుజ్జుల యల్లమందా రెడ్డి ఆశ్చర్యం ప్రకటించారు.

శ్రీ రెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేస్తూ "మావద్ద సిమెంట్ ఫ్యాక్టరీ బొగ్గుకొరత అనే వంకతో పనిచేయకుండా స్తబ్ధత వరించింది. అంతిమ క్షణం దాకా ఊరుకుని ఫ్యాక్టరీని మూసివేసింది. సెంట్రల్ రైల్వేవారు బొగ్గువాగన్ల సరఫరాగురించి తారీఖులతో సహా వివరంగా ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో వాస్తవ విషయాలు బయటపెట్టటం జరిగింది. కాబట్టి బొగ్గురవాణా సౌకర్యాలు లేవందున ఫ్యాక్టరీ మూసివేశామని వంకపెట్టిన మాచెర్ల ఫ్యాక్టరీ విషయంలో తత్వరమే దర్యాప్తుజరగాలి" అని కోరారు.

శ్రీ రెడ్డి పత్రికాప్రకటనలోయింకా జులాలువున్నది. "ఆంధ్రా సిమెంట్ కంపెనీ వారు గూడా 33 శాతం పని వారిని తగ్గిస్తూ అందుతో బాటే ఉత్పత్తి తగ్గించారు. నేను పేకరించిన తీ వార్త ఒకవేళ అబద్ధమైనదైతే పోయినా, మంచిర్యాలలోని ఈ కంపెనివారి అధ్యక్షుడు నడుస్తున్న ఫ్యాక్టరీ ఉత్పత్తి ఆపివేస్తున్నంత భయపడటం లేదని మాత్రం చెప్పగలను."

ప్రభుత్వంపై విమర్శ

"ఈ పరిస్థితులు చూస్తూంటే [illegible] అత్యవసర పరిస్థితిలో సిమెంట్ కంపెనీల వారంతా [illegible] తగ్గించాలని ఒకమాట అనుకున్నారని అనిపిస్తుంది. ఈ [illegible] ప్రభుత్వం [illegible] కల్పించుకోకుండా [illegible] ఇతరాంతి [illegible] ప్రభుత్వపక్షం [illegible] మరి [illegible] ప్రజాప్రతినిధుల బొగ్గు, [illegible] అత్యంత ప్రాధాన్యమైనవి [illegible] కొరత ప్రజలకు చాలా [illegible] కల్గించే విషయాలు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని ఆగుతుందా?

"పరిస్థితి దారుణంగా వున్నది నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని ఈ రెండూ సరిగా లభ్యంగాని కారణంగా ఆగిపోతుందనే భయం జాస్తి అవుతున్నది. ఇంత బ్రహ్మాండమైన ప్రాజెక్టుపని ఆగిపోకుండా సత్వరచర్యలు తీసుకోవాలి. ఏదో విధంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని అనేక యితర కార్యక్రమాలను ఆపివేసి ఈ ప్రాజెక్టు నిర్మాణం సాగించినా, పరిస్థితి యథాతథంగానే వుండగలదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణం బొగ్గు, సిమెంటు కొరత సమస్యా పరిష్కారానికి యాశక్తులాయత్నించి ఒక దారి చూపాలి.

దేశవ్యాప్తంగా రోడ్డు, రైలు రవాణా అభివృద్ధి

రు. 365 కోట్లు కేటాయించినట్లు శ్రీ సుబ్బరాయన్ ప్రకటన

మద్రాస్, జూన్ 22

"దేశంలో రవాణా సౌకర్యాల యితోధికంగా పెంపు చేయటానికి ప్రభుత్వం అనవరత తమా కృషి జేస్తూనేవున్నది" అని కేంద్రరవాణా సరఫరాల శాఖామంత్రి డా. సుబ్బరాయన్ నేడు ఆంధ్రవాణిజ్యమండలి 33 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అభిభాషించారు.

వారింకా యిలా అన్నారు "తృతీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా రోడ్డు రైలు రవాణా సౌకర్యాల అభివృద్ధి చేయాలని నిశ్చయించింది.

అంతర్జాతీయ పరోభివృద్ధి సంఘం రోడ్డు రవాణా పెంపకానికై రు. 27 కోట 90 లక్షలు ఋణం మంజూరు చేయటంవల్ల ప్రభుత్వం ఈ కార్యక్రమా లనవలీలగా పూర్తి చేయగలదు. మొదటో రు. 276 కోటు మాత్రమే ఈ పథకానికై వెచ్చించాలని నిశ్చయించినా, తదుపరి కేటాయింపు రు. 325 కోట్లకు పెంచటం జరిగింది. దీనినిబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటుందో నిర్ణయం చేయత్తు

ఆచార్య కబీర్‌కు ఏథెన్స్ విశ్వవిద్యాలయ డాక్టరేటు పట్టా

న్యూఢిల్లీ, జూన్ 23

భారత ప్రభుత్వ శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఆచార్య హుమాయూన్ కబీర్‌కు ఏథెన్సు విశ్వవిద్యాలయంవారు తమ విశ్వవిద్యాలయ మందిరంలో జరిగిన ఒక మహోత్సవంలో సాహిత్యంలో డాక్టర్ పట్టా (గౌరవ) ఇచ్చింది ఏథెన్సు విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య కబీర్‌కు స్వాగతం పలుకుతూ భారత గ్రీసు దేశాలమధ్య చిరకాలంగా ఉన్న సంబంధ బాంధవ్యాలను గురించి ముచ్చటించి యీ ఉభయ దేశాల పండితులు, మేధావులు, ఇంకా ఎక్కువ సన్నిహితం కావడం అవసర మన్నారు.

ఆచార్య హుమాయూన్ కబీర్ తమ ఉపన్యాసంలో మానవసంస్కృతి పురోభివృద్ధికి గతంలో భారత గ్రీసు దేశాలు చేసిన సేవను వివరించి ఇకముందు కూడా యీ ఉభయ దేశాలు మానవపురోభివృద్ధికి కృషిచేయగలవని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

ఉపాధ్యాయుల జీతాలు

జూన్ 25 సమావేశంలో పరిశీలన

హైదరాబాదు, జూన్ 22

ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ళను మార్చటంవల్ల ఏర్పడిన అనేక చిక్కు సమస్యలను గురించి ఆంధ్ర ప్రదేశ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గంలో చర్చిస్తారు. ఈ సమావేశం యీనెల 25న జరుగుతుంది.

తెలంగాణా ఉపాధ్యాయుల విషయమై కార్యవర్గం పరిశీలించి కాబోయే మహాసభలో నిర్ణయాలు చేస్తామని యీసంఘ కార్యదర్శి శ్రీ సి. రామయ్య అన్నారు.

గతరెండున్నర సంవత్సరాల నుంచి రాష్ట్రప్రభుత్వం ఎదుట నలుగుతున్న కొన్ని రకాల తెలంగాణా ఉపాధ్యాయులకు యీ మార్చిన స్కేళ్ళను వర్తింపచేసే విషయం అన్నిటికన్నా ముఖ్యమైందన్నారు.

ఈమార్పుపల 60 మంది ఉపాధ్యాయులకు ఎలాంటి లాభంచేకూరలేదన్నారు వియ్యిమందికి సాధారణ లాభం ఏర్పాటు చేకూరిందన్నారు.

1958 నవంబరు 18 పూర్వం ఆంధ్రప్రాంతంలో ఉన్నకరువు భత్యాన్ని తెలంగాణా స్కేలుకు ప్రమోటు అయినవారికి వర్తింపచేసే విషయం మరో ముఖ్యమైన సమస్య అన్నారు

చేతనాల సంఘం సిఫారసుచేసిన మూడురకాల కరువుభత్యాలలోను ఇది అన్నిటికన్నా తక్కువ రకానికి చెందినదన్నారు.

సిబ్బంది వేతనాలుకాని, వారి ఉద్యోగ సౌకర్యాలలో కాని, వారికి నష్టం కలిగించే విధంగా యీ పునర్వ్యవస్థీకరణ ఉండకూడదని కేంద్రం భావిస్తున్నదన్నారు శ్రీ రామయ్య.

వరంగల్లు వర్తకులచే పబ్లిక్ పద్ధతి అమలు

హైదరాబాదు, జూన్ 22

వరంగల్లులోని బంగారు, వెండి నగల వర్తకులంతా జూన్ 1 నుంచి పబ్లిక్ పద్ధతిని అనుసరిస్తున్నారు.

రాష్ట్రంలో బియ్యం రవాణాకు వ్యాగెన్ల కొరత

—:(o):—

రైల్వే మంత్రికి మిల్లర్ల సంఘం మెమొరాండం

న్యూఢిల్లీ, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లర్ల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోషయ్య నేడిక్కడ రైల్వేమంత్రి జగ్‌జీవన్‌రాంను కలుసుకొని, రాష్ట్రంలో బియ్యం రవాణాకు వాగెన్లు సరఫరా చేయబడుతున్న తీరు "ఆందోళనకరంగా" ఉన్నదని తెల్పుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

వ్యాగెన్లకొరత కారణంగా రాష్ట్రంలోని వివిధ మిల్లులలో సుమారు 25 కోట్ల రూపాయలు విలువచేసే బియ్యం నిల్వపడి ఉన్నదని ఆ మెమొరాండం తెలుపుతున్నది.

దక్షిణభారత రైల్వే సంఘంపై క్రమశిక్షణ చర్య

త్రివేంద్రం, జూన్ 23

క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించిందని ఆరోపణపై దక్షిణభారత రైల్వే సిబ్బంది సంఘాన్ని అఖిల భారత రైల్వేమెన్సు ఫెడరేషన్‌నుంచి బహిష్కరిస్తూ నిన్న యీ ఫెడరేషన్ సాధారణ మండలి తీర్మానించింది.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ యీ విషయాన్ని వెల్లడిస్తూ యీ సంఘాన్ని యీ విధంగా తొలగించడం ఇది నాల్గవసారన్నారు.

దక్షిణరైల్వే సిబ్బంది సంఘంలో 32 వేలమంది సభ్యులున్నారు.

దక్షిణరైల్వే సిబ్బంది సంఘానికి, అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్‌కు కూడా అధ్యక్షుడైన శ్రీ యస్ గురుస్వామి యీసమావేశానికి హాజరుకాలేదు బకమత్యంకోసందక్షిణరైల్వే సిబ్బంది సంఘవర్యను కమించమన్నారు.

శ్రీ బి. ఎస్. మూర్తి వద్దకు దళితజాతుల రాయబారం

హైదరాబాద్, జూన్ 23

భారతీయ దళితజాతుల సంఘ (తెలంగాణా) కార్యదర్శి శ్రీ అర్జున్ కుమార్ నాయకత్వాన ఒక రాయబారవర్గం మొన్నకేంద్ర ఉపమంత్రి శ్రీ బి యస్. మూర్తిని కలుసుకొని రాబోయే ఎన్నికలపై తమ దృక్పథాన్ని వివరించారు.

సాంఘికసేవలో నిమగ్నులయిన వారికి, వైతిక ప్రవర్తన కలవారికి మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థిత్వం లభ్యమవుతుందని శ్రీ బి. యస్. మూర్తి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

ఈ రాయబారవర్గం శ్రీ సంజీవ రెడ్డినికూడా కలుసుకొన్నది.

నాటక ప్రదర్శన వృత్తి విద్యగా గుర్తించాలి

శ్రీ కామేశ్వరరావు అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 23

ఇండియన్ నేషనల్ థియేటర్ వారు శ్రీ సానం నరశింహారావు అధ్యక్షతన కొన్ని నాటక ప్రదర్శనలు నిర్వహింప నిశ్చయించారు.

శ్రీ అవసరాల వెంకట నరసు అను నడించిన రవీంద్ర కవీంద్రుని "స్టోఫాఫీస్" జులై 7 న వై. యం. సి. హాల్లో ఈ థియేటర్ ఆధ్వరంలో ప్రదర్శింప బడుతుంది. కొద్దిరోజుల్లో పీయు కాబూలీ వాలా నాటకాన్ని గూడా ప్రదర్శింప నున్నారు.

విదేశాల్లో రంగస్థల విద్యలో అనుభవం గడించిన శ్రీ పి. యస్ రామారావు రంగస్థల సాంకేతిక విషయాలపై అధ్యక్షత వహిస్తారు నాటక రంగంలో శిక్షణ పొందిన సంగీత, నృత్యాల్లో నుశిక్షుతులైన నటీ నటకులు ఈ థియోటర్‌కు సంబంధించి అనేకులున్నారు.

"నాటకప్రదర్శన వృత్తి విద్యగా గుర్తింప బడేందుకు, మా థియేటర్ వారు బాగా తయారైన నాటకాలను రాష్ట్ర వ్యాప్త పర్యటనలో ప్రదర్శించాలని నిశ్చయించాము" అని థియేటర్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాశీశ్వరరావు తెలియ జేశారు

(స్వ. వి)

కమ్యూనిస్టు పార్టీ నూతన కార్యదర్శులు

బెంగుళూరు, జూన్ 22

కమ్యూనిస్టుపార్టీ కొత్తకార్యదర్శులుగా యిసారి 5గురినే ఎన్నుకొన్నారు. ఇదివరలో 9 మంది ఉండే వారు.

కొతగా ఎన్నికైన కార్యదర్శులు: శ్రీఅజయ్ ఘోష్; ప్రధాన కార్యదర్శి యస్. ఎ. డాంగే, భూపేష్‌గుప్తా. డాక్టర్ జడ్. ఎ. అహ్మద్, శ్రీ యం. యస్. గోవిందన్‌నాయర్.

శ్రీ గోవిందన్‌నాయర్ కొత్తగా కార్యదర్శి అయినారు.

1951 ఒడంబడికను 35 యేళ్ల లోగా సవరించరాదు

—:(o):—

రాజకీయ ప్రవేశంలేని వ్యక్తుల సమావేశం తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 23

"1951 కృష్ణా గోదావరీ నదీజలాల ఒప్పందాన్ని యదాతథంగా గౌరవించాలి. ఒప్పందంలో సూచించిన ప్రకారం 25 సంవత్సరాల వరకూ ఆ ఒప్పందాన్ని పునర్విమర్శిక రింపతగదు. ఈ లోగా ఆంధ్ర ప్రదేశ్ తలపెట్టిన అన్ని పాజెక్టులనూ తన కోటాకు చెందిన నదీజలాల వినియోగంతో పూర్తి చేయగలదు. అని నేడు స్థానికంగా జరిగిన రాజకీయ పక్షాలకు చెందని వారి సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి రాష్ట్ర శాసన మండలి సభ్యులు శ్రీ వెంపటి పురుషోత్తం అధ్యక్షత వహించారు.

"అన్ని పార్టీలవారూ ఈ సమస్య విషయంలో ఏకాభిప్రాయులై వున్నారు ఏకీగ్రవ ప్రజాభిప్రాయం ఉద్యమం; మంత్రి మండలి సమైక్య బలంతో సంఘటిత పడినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని పునర్విమర్శీకరింపబడాలని పట్టిడు చేయబాలదు. ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం సమకూర్చగలదు" అని మరో తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది.

"మెట ప్రాంతాల్లో త్రాగే నీరు సరఫరా చేయాలి. రాష్ట్రంలోని నదులపై ఎన్ని పెద్ద చిన్న ప్రాజెక్టుల నిర్మాణానికి పిలుపుంటుందో ప్రభుత్వం సర్వేచేయాలి. తద్వారా ఆహార పదార్థాల విషయంలో స్వయంసమృద్ధిసాధించేందుకు ప్రభుత్వం పూనుకోవాలి." అనే యింకో తీర్మానానికి యీ సమావేశం ఏకగ్రీవామోదం తెల్పింది.

"మానవ సేవక సమాజం" నెలకొల్పి, పేదతనం, నిరక్షరాస్యతల నిర్మూలన పోరాటం దేశవ్యాప్తంగా సాగించేందుకు సమావేశ కర్తకు సర్వాధికారాలు యివ్వడానికి ఈ సమావేశం నిశ్చయించింది.

రేపు ఇక్కడికి రానున్న గుల్జారీలాల్ కమిషన్‌ను కలుసుకునేందుకు శ్రీయుతులు వి. పురుషోత్తం, కొన్నిడి సూర్య ప్రకాశరావు, అయ్యంకి వెంకటరమణయ్య (సమావేశకర్త) పి. సూర్య నారాయణ ప్రభృతులతో ఒక రాయబార వర్గాన్ని ఈ సమావేశం ఎన్నుకున్నది.

రిటైర్డ్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీరాజు, డిప్యూటీ చీఫ్‌ఇంజనీర్ శ్రీ యం. వి. కృష్ణారావు, తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

శ్రీ పురుషోత్తం సమావేశాన్ని ముగిస్తూ "ఈ నదీజలాల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా యివ్వాలి." అని నొక్కి వక్కాణించారు.

ఆంధ్ర వాణిజ్య మండలి ఎన్నిక

మద్రాస్: జూన్ 22

శ్రీ యస్. వెంకటరంగం, అధ్యక్షులుగానూ, శ్రీ యుతులు ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, వి. జి. యస్. ఎ. ప్రసాదులు ఉపాధ్యక్షులుగానూ ఆంధ్ర వాణిజ్యమండలికి నిన్న ఎన్నికైనారు.

నిర్బంధ విద్యా వారోత్సవం

హైదరాబాద్ జూన్, 22

విద్యాశాఖ ప్రతిపాదన 'నిర్బంధ విద్యా వారోత్సవా'న్ని జంట నగరాలలోని అనేక పాఠశాలలు కొనసాగిస్తున్నాయి.

సికింద్రాబాదులోని నల్లగుట్ట బాలికోన్నత పాఠశాల, కాచిగూడాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాచిగూడాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, తదితర పాఠశాలలు యీ ఉత్సవాన్ని జరిపాయి.

స్వతంత్ర పార్టీ ఎన్నికల సంఘం

విశాఖపట్టణం, జూన్ 22

స్వతంత్రపార్టీ ఎన్నికల సంఘాన్నినిన్న ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టి ఇక్కడ సమావేశమై ప్రకటించింది

ఈ సంఘంలో యీక్రింది వారు సభ్యులుగా ఉంటారు: శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ యస్. శంకర రెడ్డి, శ్రీ రంగారెడి శ్రీ టి. కృష్ణమ్మ శ్రీ జి. లచ్చన్న, శ్రీ జి చంద్రమౌళి శ్రీ జె. డి. ఇటాలియా, శ్రీజి యల్. అప్పారావు

పార్టీకార్యవర్గ సమావేశం నిన్న, నేడు ఇచ్చట సమావేశమై లాబోయే ఎన్నికలను గురించి, పార్టీనిర్మాణాన్ని సంబంధించిన వ్యవహారాలను గురించి పరిశీలించింది.

నిన్నసాయంకాలం ఆచార్యరంగా, శ్రీ యం. ఆర్. ముసారిపారి కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

యుద్ధ ఖైదీలకు బదులుగా ట్రాక్టర్లు

తేలికరకం తీసుకోటానికి ఫిడల్‌కాస్ట్రో విముఖత

కివెస్ట్, హవానా, జూన్ 23

క్యూబాపై గత ఏప్రిల్‌లో జరిగిన విఫలదాడిలో పట్టుబడిన ఖైదీలకు బదులుగా తేలికైన ట్రాక్టరను తీసుకొనటానికి ప్రధాని ఫిడల్ కాస్ట్రో నేడు నిరాకరించారు,

యుద్ధ ఖైదీలను ఎటువంటి ట్రాక్టరు, ఎన్ని ట్రాక్టరు ఇస్తే విడుదల చేసేది మొదటి నుంచి తాము స్పష్టంగా చెప్పి తూనే ఉన్నామని, ఇప్పుడు తను షరతులను మార్చుకొన్నదాని అమెరికన్లు చేసిన ఆరోపణ అబద్ధమని ఫిడల్ కాస్ట్రో అన్నటు హవానా రేడియో ప్రకటించినది.

కాంగోలో సమితి అక్కర తీరింది

షోంబే ప్రకటన

లియోపాల్డు విల్లి, జూన్ 23

కాంగో కేంద్ర ప్రభుత్వంతో తాను ఒడంబడికకు వచ్చినకారణాన, యిక కాంగోలో సమితి అక్కర తీరిపోయిందని కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న యిక్కడ అన్నారు.

సమితితో ఒప్పందం కుదుర్చుకోవటంలో కాంగో కేంద్ర ప్రభుత్వం ఒక ఒప్పదం చేసిందని వారారోపించారు.

ప్రధాని ఇలియో ఇంటివద్ద జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ జనరల్ మొబుటూ కృషివల్ల తనకు నిర్బంధ విముక్తి కల్గిందనీ, తన నిర్బంధం విదేశశక్తుల ఒత్తిడివల జరిగిందని షోంబే ఆరోపిస్తూ అదంతా గత జులైనెల బంధనం అన్నారు.

కటాంగా రాష్ట్ర సైన్యానికి అధిపత్యం వహించేందుకు, కేంద్ర ప్రభుత్వ సైనికాధికారిగా లులువా బరీ పేనాకల్నల్ మొబోడ్యూత్వరలో ఎలిజబెత్ విల్లికి వెళ్ళనున్నట్లుమొబుటూ వెలడించారు.

మూడు రోజులక్రితం గిజింగా ప్రభుత్వంలో సైన్యాల నిరాయుధీకరణ విషయమై కుదుర్చుకొన్న ఒప్పందంకు సంబంధించి దరిమిలా చర్యలు గైకొంటోన్నారా అని అగోష్ఠిలో జనరల్ మొబుటూను ప్రశ్నించగా సమయానికి అక్కడకు వచ్చిన దేశ వ్యవహారాలమంత్రి మొబుటూకు సమాధానం ఇవ్వకుండా అడ్డుపడ్డాడు.

దక్షిణాఫ్రికాలో ఇండో-పాకిస్తానీ జాతీయులు

దర్బాన్, జూన్ 23

ఇండో-పాకిస్తానీ జాతికి చెందిన వారి విషయమై దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంప్రదింపులు పురోదురించేందుకు భారత-పాకిస్తాన్‌లు సిద్ధ పడటాన్ని నేటాలు కాంగ్రెస్ పెద్దరాజనీతిగా అభివర్ణించింది.

ఈ సారికూడా పరిణామికా పిరికోర్కెను నిరాకరిస్తే అది నిజంగా విపాద సంఘటనే కాగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. యం నాయకర్ ఒక ప్రకటనలో అన్నారు

అణ్వాయుధ పాటవ పరీక్షలు

పాశ్చాత్యుల వైఖరి బ్రిటిష్ ప్రధాని పునరుద్ఘాటన

లండన్ జూన్ 23

అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధం గూర్చి జెనీవాలో చర్చలు జరుగుతున్నంత కాలం, పాశ్చాత్య రాజ్యాలు, అణ్వాయుధ పరీక్షలపై విధించుకున్న నిషేధాన్ని కొనసాగిస్తూంటాయని బ్రిటిష్ పార్లమెంటులో ప్రధాని మాక్మిలన్ నిన్న పునరుద్ఘాటించారు.

జులైలో సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ సమావేశం

ఎన్నికల కార్యక్రమాన్ని చర్చిస్తారట

హైదరాబాదు, జూన్ 23

సోషలిస్టుపార్టీ జాతీయకమిటి సమావేశం జులై 12, 13 14 తేదీలలో హైదరాబాదులో జరగగలదని పార్టీ కేంద్ర కార్యాలయం నేడుప్రకటించినది

ఈ సమావేశంలో కమిటి, పార్టీ ఎన్నికల విధానాన్ని "ఎన్నికల వ్యూహాన్ని" గురించి చర్చ జరపగలదని ఆ ప్రకటన తెలుపుతున్నది. డా॥ రామమనోహర్ లోహియా సిద్ధపరుస్తున్న ఎన్నికల ప్రణాళికను కూడా కమిటి చర్చిస్తుంది

పార్టీ పోటీచేసే నియోజక వర్గాల తొలి జాబితాను ఎన్నికల నిబంధనలను రూపొందించటానికి పార్టీ పార్లమెంటరీ బోర్డు జులై 12 వ తేదీన ఇక్కడ సమావేశం జరుపుతుంది. జాతీయ పక్షంగా ఎన్నికలసంఘం పరిగణను పొందటానికిగాను పార్టీ లోక్ సభకు పిలైనన్ని ఎక్కువ సానాలనుంచి పోటీ చేయగలదని పార్లమెంటరీ బోర్డు కార్యదర్శి శ్రీ జి. మురహరి అన్నారు. 200 లోక్‌సభ సానాలకు పోటీ చేయాలని పార్టీ ఇప్పుడు నిర్ణయించినది,

సోవియట్ కూటమి శాలకు అమెరికా ధాన్యం

వాషింగ్టన్, జూన్ 23

అమెరికాలోని మిగులు ధాన్యాలను రష్యాకు, రష్యా అధిపత్యంలోని తూర్పు యూరపియన్ దేశాలకు అమ్మకం చేయాలని అమెరికా ప్రభుత్వం నిన్న అధికారమిచ్చింది.

అమెరికా ఎగుమతి లైసెన్సింగు విధానాన్ని సడలించే ఉద్దేశంతో, వాణిజ్యశాఖ ప్రభుత్వపరామర్శంపొందటానికి అర్హమైన ఆహారధాన్యాల అమ్మకానికి చెల్లింపేడబ్బును రవ్వనే రూబుల్సులో కాకుండా, మారక ద్రవ్యంలో చెల్లించాలన్నారు.

ఇదివరలో ప్రభుత్వ విరాళానికి అర్హమైన మిగులు ఆహారధాన్యాన్ని యీ దేశాలకు అమ్మకం చేయడం లేదు.

వైనాకు, క్యూబాకుమాత్రం ఈ అమ్మకం జరగదు.

కేరళలో మాత్రమే పొత్తు

ప్రజాసోషలిస్టుల వైఖరి స్పష్టీకరణ

త్రివేంద్రం, జూన్ 23

కాంగ్రెస్ ముస్లింలీగులతో పొత్తు కేరళ మట్టుకే పరిమితమై ఉండాలని ప్రజాసోషలిస్టు పార్టి స్పష్టం చేసినదని ప్రస్తుతం త్రివేంద్రంలో ఉన్న పార్టీ నాయకుడు శ్రీ పీటర్ అల్వారిస్ అన్నారు,

ఈ రోజు ఉదయం ఇక్కడ ఎలేకరులతో ముచ్చటిస్తున్న శ్రీ అల్వారిస్ ముస్లింలీగ్‌తో పొత్తును ఇతర ప్రాంతాలకు విస్తరించటానికి జరిగే ప్రయత్నాలను పార్టి ప్రతిఘటించగలదని అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలో బోనస్ పథకం

ఉన్నతస్థాయిలో సమాలోచనలు

న్యూఢిల్లీ, జూన్ 23

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకు గూడా బోనస్ పథకం విస్తరించజేసే విషయము, ఆ పరిశ్రమలను బోనస్ కమిషన్ పరిధిలోనికి తీసుకొచ్చే విషయములుగురించి ఉన్నత స్థాయిలో మంత్రుల మధ్య సమాలోచనలు జరిగాయి.

రైల్వేలులాంటి వాణిజ్యతరేరంగంలోని పరిశ్రమలను యీ బోనస్ స్కీము అన్వయింప జేయకుండుటకు వారిమధ్య ఏకీభావం కుదిరింది ఈ విషయాలపై అంతిమ నిర్ణయం గైకొనేముందు మంత్రివర్గం పరిశీలన అవసరమని తెలుస్తోంది. శ్రీ మొరార్ జీ ఎక్సైజులు గా సు, మరో యిద్దరు మంత్రులు గాసు బోనస్ కమిషన్ ఏర్పాటైంది.

అస్సాం మంత్రివర్గం

రద్దు చేయాలని జనసంఘ అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జూన్ 23

ప్రస్తుత అస్సాం మంత్రి వర్గాన్ని బర్తరఫు చేసి రాష్ట్రపతి పరిపాలనను నెలకొల్పాలని అఖిల భారత జనసంఘ (ఉత్తర ప్రాంతం) అధ్యక్షుడు ప్రొఫెసర్ బల్రాజ్ మధోక్ నిన్న ఇక్కడ సూచించారు.

భారత దేశ ఐక్యతకు, రక్షణకు అస్సాం పరిస్థితి ప్రమాదకరంగా ఉందనీ, అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయుల నందరిని వెంటనే బయటికి పంపించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలనీ ఆయన అన్నారు.

అస్సాం-బెంగాలీ భాషా వివాదాన్ని అస్సాం ప్రభుత్వంలోని కొందరు స్వార్థపరులు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.

ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైనవారి పునరావాసానికి జాతీయ విధానం

—:(o):—

ప్రధానినెహ్రూకు శ్రీ ఎ.కె.గోపాలన్ అభ్యర్థన

త్రివేంద్రం జూన్ 23

12 రోజులు నిరాహారదీక్ష కొనసాగించిన కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన రెండు వారాలపాటు ఇక్కడ విశ్రాంతి తైకొంటారు.

జాతీయ పునర్నిర్మాణం కార్యక్రమాలు ప్రణాళికా పథకాల వల్ల ఒక చోట నుంచి ఖాళీచేయించిన వారి పునరావాస సమస్యగురించి యోచించాలని కోరుతూ ప్రధానికి లేఖ రాశామని కొట్టాయంనుంచి బయల్దేరేముందు ఒక ప్రకటన లోనూ ఆయన చెప్పారు అమరావతినుంచి మనమంతా గుణపాఠం నేర్చుకోవాలని ఆయన అన్నారు

ప్రజలను ఖాళీ చేయించటానికి నిర్వాసితుల పునరావాసానికి ఒక జాతీయ విధానం రూపొందిని అమలు జరపాలని అనుసరించాలని శ్రీ గోపాలన్ కోరారు.

ఈ జాతీయ విధానంలో నిర్వాసితులకు సాగుకులాయికైక భూములు కేటాయించటం, ప్రభుత్వ వ్యయంతో లోళ్ళుసిద్ధంచి ఇవ్వటం, నిర్వాసితులకు ఉద్యోగ సౌకర్యం కల్పించటానికిగాను కొత్త పరిశ్రమలను ప్రారంభించటం మొదలగునవి చేర్చాలని ఆయన సూచించారు

దేశంలో కూర్చిన టెలిప్రింటర్లు

వచ్చేవారం ప్రారంభం

మద్రాసు, జూన్ 23

గిండి పారిశ్రామిక క్షేత్రంలోని హిందుస్థాన్ టెలిప్రింటర్లు వచ్చే వారానికల్లా పిదం కాగలవని ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.ఎస్ రావు నేడు చెప్పారు. ఈ ఫ్యాక్టరీలో 70 టెలిప్రింటర్లను కూర్చారు ఇంగులో 50 టెలిప్రింటర్లు తంతి సాలాలకు. తక్కిన వి విదేశ వార్తా వాహక శాఖకు సరఫరా చేస్తారు.

మైసూర్ ప్రభుత్వ నిర్ణయం

వైద్యశాస్త్రంలో డిప్లొమా తరగతులు

బెంగుళూరు, జూన్. 23

వైద్యశాస్త్రంలో డిప్లొమా తరగతులను ప్రారంభించాలన్న విషయంలో మైసూరు ప్రభుత్వం తుది నిర్ణయం గైకొన్నదని తమకు కేంద్ర ఆరోగ్యమంత్రి అశీర్వాదం కలిగిందనని ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి అన్నారు మైసూరులో ఒకటి బిజాపూర్‌లోనూ ఒకటిరెండు పాఠశాలలో ప్రారంభిస్తారు.

కెన్నెడీకి స్వస్థత

వాషింగ్టన్ జూన్ 23

అధ్యక్షుడు కెన్నెడీకి ఇప్పుడు పూర్తిగా స్వస్థత చేకూరినట్టే అయితే ఆయన ఇంకా బలహీనంగా మాత్రం ఉన్నారని వైట్‌హౌస్‌నుంచి వెలువడిన ఒకప్రకటన తెల్పుతున్నది.

కెన్నెడీ నేడు జపాన్ ప్రధాని హయాతో ఇరవైతో 15 నిమిషాలు మాటాడాడు ఇరవై ఏళ్ళకాలు పుచ్చుకోటానికి వైట్ హౌస్ కు వచ్చాడు.

ప్రధానన్యాయ మూర్తి విదేశ పర్యటన

అమ్స్టర్డామ్, జూన్ 23

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టరు బి. పి. సిన్హా లండన్‌నుంచి నిన్న నిష్క్రమించేరు. వీరు హేలెంకులో 4రోజులపాటు పర్యటిస్తారు దక్షిణ న్యాయ న్యాయవాద ప్రముఖులను కలుస్తారు. అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సందర్శిస్తారు,

డాక్టరు బేనస్ సమీపించిన భారత రాజ్యాంగాన్ని జీవనవర్తనపై మనుధర్మశాస్త్రాన్ని, డాక్టరు కీస్ వ్రాసిన ధర్మశాస్త్రాల చరిత్రలను దక్షిణ సుప్రీంకోర్టు గ్రంథాలయానికి వీరు బహూకరిస్తారు.

పాకిస్తాన్‌లో వివాహ చట్టం

కరాచీ, జూన్ 22

ఉరేమా తెగ వారు తీవ్రంగా ప్రతిఘటించినా, పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం, ముస్లిం కుటుంబ జీవితానికి సంబంధించిన శాసనాన్ని అమలు చేయటానికి నిశ్చయించింది

బహు భార్యాత్వాన్ని నిషేధించే యీ శాసనాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం మార్చిలోనే చేసింది.

తూర్పు పాకిస్తాన్‌లో యీ శాసనాన్ని జులై 1 నుంచి అమలు చేస్తున్నారు. పశ్చిమ పాకిస్తాన్‌లో

బెంగాలీ గజ ఈతగాడు

50 గంటల ఏకబిగిని ఈదిన నితీంద్రరె

లండన్ జూన్ 23

వచ్చే 23 తారీఖు నాడు ఇంగ్లీషు చానల్‌లో అటునుండి ఇటూ, ఇటు నుండి అటూ ఈదడానికి బెంగాలీ యువకుడు నితీంద్ర నారాయణరే సన్నాహాలు పూర్తి చేసుకుంటున్నాడు ఇంతవరకు ఇంతటి సాహస యత్నం చేసినవారు లేరు 20 పౌండ్ల బరువు నిండిన ఈ బెంగాలీ యువకుడు ఏడవయేటనే ఈత ప్రారంభించాడు 17 వయేట ఒక పారిశ్రామికవేత్త చెరువులో ఎకబిగిన 50 గంటలు ఈదాడు

ఈత పోటీలలో ఈ యువకునికి రెండువందల కప్పులూ ఎడు పతకాలూ లభించాయి.

తన యత్నంలో తగు సూచనల కోసం కొద్ది వారాల క్రితం కెలేషుండి వాటర్ వరకూ ఈదిన ఇమ్మారి దరోతి పెర్కిన్స్‌ను కలుసుకొని సలహాలను కుంటున్నాడు

ఈ యత్నంలో విజయం సాధించగలనని నమ్మకం నితీంద్రకు బలంగా ఉన్నదట.

పారిశ్రామిక రుణాల గరిష్ట ప్రమాణం

కలకత్తా, జూన్ 23

పారిశ్రామిక సంస్థలకు యిచ్చే రుణాల గరిష్ట ప్రమాణాన్ని రు. 10 లక్షల నుండి రు. 20 లక్షలకు పెంచాలని పలు రాష్ట్రాల ఆర్థిక సంస్థల సమావేశంలో నూతన రిజర్వు బ్యాంకు గవర్నరుగా ఉన్నదని ప్రముఖ పారిశ్రామిక నేత శ్రీ బి. యం. బిర్లా అన్నారు.

పోర్చుగల్‌కు చర్చిల సమర్థన హెచ్చరిక

బెర్లిన్, జూన్ 23

[illegible] కాండను, [illegible] అవసరమైనప్పుడు చర్చిల సంస్థ [illegible] నిర్వహించింది. తన [illegible] పోర్చుగల్ [illegible] పోర్చుగల్ కోల్పోగల [illegible] నిర్వహణలో హెచ్చరించ[illegible] ఈ సంస్థకు 50 దేశాలలోని [illegible] సంఘాలు అనుబంధంగా [illegible]

పారం నెం. 3

హైదరాబాద్ ఇన్‌సాల్వెన్సీ చట్టంలో 41వ సెక్షన్ క్రింద నోటీసు

సికిందరాబాద్ సిటీసివిల్ కోర్టు

చీఫ్ జడ్జివారి సమక్షంలో

1956 సంవత్సరపు 1/6 నెంబరు

ఇన్‌సాల్వెన్సీ పిటిషనులో

ఐ. ఏ. నెం. 478 ఆఫ్ 60

దుందిగల్ జగదీశ్వరయ్య-పిటిషనర్ (ఇన్సాల్వెంట్) అమేటి గంగయ్య ఇత్యాదులు-క్రెడిటర్లు

పైన తెలిపిన ఐ.ఏ లో, హైదరాబాద్ ఇన్సాల్వెన్సీ చటంలోని 41 సెక్షన్ క్రింద పిటిషనరు దాఖలు చేసిన దరఖాస్తు, విచారణకు కోరువారి సమక్షంలో 30-6 61 తేదీన వస్తుందని ఇందుమూలముగా తెలియజేయడ మైనది

[సం] సి. బాలగోపాల్

పిటిషనరుకు అడ్వొకేటు.



సోల్ ఏజంటు: ధారా అండ్ కో 86 నైనియప్పనాయకన్ వీధి మద్రాసు-3

చేనేత సహకార సంస్థల వ్యవహారాలపై ప్రభుత్వ విచారణ

:(o):

మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ వెల్లడి

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, జూన్ 23

ఆంధ్ర చేనేత సహకారసంఘము, హైదరాబాదు చేనేత సహకార సంఘములపై ఇటీవల వచ్చిన అనేక ఆరోపణలను గురించి ప్రభుత్వం విచారణ జరిపించనున్నదని లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వెలడించారు.

విమర్శ. ప్రతి విమర్శలకు దిగేముందు చేనేత నాయకులు సహనమును ప్రదర్శించటం చాలా అవసరమని ఇటీవల పత్రికలలో జరుగుతున్న వాదోప వాదాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మణ్ చేనేత నాయకులకు సలహా యిచ్చారు

వాణిజ్యం దృష్ట్యా చేనేత పరిశ్రమ అత్యంత ప్రాధాన్యత వహించింది. అలాంటి ప్రధాన సమస్యను తీవ్రమైన ఆరోపణలతో బజారు పాలు చేయటం మంచిది గాదనీ అల్లా చేయటం వల్ల ఆ సంస్థల పరపతి ప్రతిష్ట దెబ్బతిన గలదనీ వారన్నారు

రెండు కేంద్ర చేనేత సహకార సంఘాల ఆర్థిక స్థితి గతులను గురించి ప్రభుత్వం అనక్తితో విచారిస్తోన్నది. ఆ సంస్థల అయ. వ్యయ పట్టికలను గూడా ప్రభుత్వం తెప్పించుకున్నదని అన్నారు.

విచారణ కర్తలకు, యీ సంస్థలను గురించి రిజర్వు బ్యాంకు గావించిన వివేదికలు గూడా అందజేయ బడగల దన్నారు ఇదంతా గూడా ఒకపక్షం రోజుల్లో జరగనున్న దన్నారు.

ఆంధ్ర సంఘంపై శ్రీ మాదాని సోమన్న, హైదరాబాద్ సంఘంపై శ్రీ ప్రగడ కోటయ్య అనేక ఆరోపణలు గావించిన విషయం గమనార్హం.

మోహన ఏ. వి. పాఠశాలల యాజమాన్యం కృషి

జంటనగరాల విద్యార్థులకు ఇతోధికావకాశాల కల్పన

సికింద్రాబాద్, జూన్ 22

మోహన్ ఏ. వి. పాఠశాలల యాజమాన్యం హైదరాబాద్‌లో బార్కెనార్ ప్రాంతంలోని లాడ్ బజార్ శివదత్ రాయ్ ఉన్నత పాఠశాలలోనూ, సికింద్రాబాద్ లోనూ ప్రాంతీయ విద్యార్థులకు స్థానాల కొరత తీర్చేందుకు నిర్ణయించారు. వీరి పాఠశాల లన్నిటిలోనూ చేరగోరే విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నారు.

మోహన్. ఏ. వి. పాఠశాల (సికింద్రాబాద్) ముఖీ రాబాద్ ఆంధ్రవాణీ ఏ. వి. పాఠశాల, చిక్కడపల్లి ఆంధ్రవిద్యాలయం, లాడ్ బజార్ పాఠశాలలో విద్యార్థులు చేరటానికి యింకా అవకాశ మున్నది ఇంగ్లీషు. తెలుగు, హిందీ, ఈ పాఠశాల లన్నిటిలో బోధనా భాషలుగా వుంటాయి.

విద్యార్థుల తల్లి దండ్రులకు సదవకాశాలు కల్పించిన ఈ పాఠశాలల యాజమాన్యం ఉత్తమ మైన విద్యా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యీ ప్రయత్న మే నిదర్శనం.

'కువైట్‌లోని విదేశీయులు

వెంటనే వెళ్లిపోవాలని ఉత్తరువులు

అమ్మాన్, జూన్ 23

కువైట్‌లో నిరుద్యోగులుగా ఉన్న విదేశీయులంతా తక్షణమే దేశాన్ని విడిచిపోవాలని కువైట్ అధికారులు హెచ్చరించినట్లు బోర్డాన్ దినపత్రిక 'అల్-మనార్' నిన్న ప్రకటించింది.

నూనె గనులకు ప్రసిద్ధి చెందిన యీ దేశంలోకి అనేక మంది విదేశీయులు ప్రవేశించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నందుకు యీ చర్య తీసుకొన్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

బోర్డాన్, ఇరాక్, సిరియా, లెబనాన్‌లకు చెందినవారు కువైట్‌లో 20 వేలమంది ఉన్నారు.

—కువైట్‌లోని ముఖ్యమైన విదేశీయులపై బ్రిటన్‌కు ఇదివరలో అధిపత్యం ఉండేది. కాని నిముడు యీ అధిపత్యాన్ని బ్రిటన్ వదిలివేసి కువైట్‌తో మిత్రత్వ సంధి చేసుకొన్నది.

Printed by K. R. Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal L.M.E.K. for the Proprietors Editor: P. Nageshwara Rao.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

100 కిలోగ్రాముల తూకంలో

శుక్రవారం, 23-6-1961

సన్నబియ్యం కొ.	62-00	75.00
సన్నబియ్యం పా.	67-00	78.00
ముతక బి.	54 00	56.00
అక్కుళ్ళు (కొ.)	57-25	61.00
అక్కుళ్ళు (పా.)	—	—
19 నెంబరు బి.	55 00	58.50
గొటె బి.		
24 నం. బి.	65 00	67.00
యస్. ఇ. ఇ. బి.	63 50	65.00
కుసుమ బి.	59.00	61.00
డి బి.	62.00	63.00
ఇ. 12 బి.	61.50	62.00
తెల్ల జొన్నలు	38.00	41.00
వట్టి జొన్నలు	34 80	36.85
పచ్చ జొ.	34 00	34 90
పసుపు	120 00	121.00
కందులు	41.00	44.80
ఎర్ర కందులు	38 00	39.00
పెసలు	55 00	60.00
మినుములు	55.00	58.00
పెనగలు	44.50	47.50
ఉలవలు	36.00	—
బెల్లం	28.00	36.00
మిర్చి	100.00	130.00
చింతపండు	78 00	98.00
ఉలిగడ్డ	15.00	19 00
గోధుమ	55.00	61.50
మక్క గోధుమ	53 00	55.00
కుసుమలు	54.00	56.50
నువ్వులు	130.00	155.00
ఆలనివలుకు	81.82	91.50
,, పెద్ద	119.00	120.00
ఆముదాలు	—	72.00
వత్తిగింజలు	38.70	37.50
నూనె 10 కి.గ్రా	22.50	—
పెద కందిపప్పు	59.00	60.00
చిన్నకందిపప్పు	52.00	54.00
మినప పప్పు	75.50	76.00
పెసరపప్పు	72.00	77.00
పెనగ పప్పు	55.00	56.00
శిరిశెనగపప్పు	54.00	55.00
లంకపప్పు	45.00	46.00
ధనియాలు	84.00	90.00
ఇలాచికాయ		

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలచర్తరులు

సిద్ధింబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజావు బంగారం	140-75
కిసాన్ మార్కు బిళ్ళ	141-00
వెండి వంద తులాలకు	235-50
,, తు 1 కి	2-37
నవరసు	93.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జూన్ 23

వెండి (రెడి)	203-75
వాయిదా	204.15
బంగారం (రెడి)	121-15
వాయిదా	120.40
సావరిన్	94.50
(ప్రతి రెడి (క్వింటల్‌ధర)	
బెంగాల్ దేశీ రు.	229-00 268.00
ధోలేరా	218.00 219.00
జరిల్లా	229.00 256.90
విజయాబ్రోచ్	259-00 293-00
విదేశీ	
కార్నాక్	1625.00 1950.00
మూడాన్స్	1875.00 1900.00
అమెరికా	1310.00-1320.00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1370
	1375
నూనెగింజలు (వాయిదా)	
ఆముదాలు	180-00
ఆవిశె (పె)	40:50
(ప్రతి గింజలు (పె)	95.50
నూనె గింజలు (రెడి)	
వేరుసెనగ పెదవి	54-50
,, (నిజాం)	56.00
కొరమాండల్	57-25
అవిశె (పెదవి)	40.25
(చిన్నవి)	38-25
ఆముదాలు (మద్రాసు)	35.75
(పెదవి)	34 50
పొద్దుతిరుగుడు నూనె,, (రెడి)	22.85
ఆవిపేనూనె (రెడి)	18.80
అల్లోదం మొదటి పటు	16.70
రెండవ రకం	16-25
కొబ్బరి నూనె	26.00
కర్నూలు (రెడి)	120.00
లవంగాలు (,,)	300.00
మిరియాలు (,,)	235.00
పొదరసం (,,)	2650.00
రాగి (తుక్కు)	220.00
సీసం	175.00
తుత్తునాగం	165.00
తగరం	175-75
150 డి ఇటలీ	16-53
120 డి ,,	16-53
150 డి జపాను	17-63

గూడ్సుబండి బోల్తా

ప్రాణ నష్టం లేని సంఘటన

మద్రాసు, జూన్, 23

గుంటకల్లు నుండి ధర్మవరం పోయే గూడ్సు బండి వెంకటంపల్లి సమీపంలో పటాలు తప్పింది. 24 వేగన్లూ బోల్తా పడ్డాయి. ఫైర్మన్‌కు కొద్దిగా గాయాలు తగిలాయి. ప్రయాణికులు లేకుండా ప్రజలకు బళ్ళు మార్చి పంపుతున్నారు రాత్రికి వ్యాయాణం సాధ్యం ఏర్పడుతుందట.

"చచ్చి" బ్రతికిన స్త్రీ

ఏలూరు, జూన్ 23

సుమారు నెల రోజుల క్రితం పిరమ్మకుంట గ్రామానికి చెందిన బిలకలపూడి సావిత్రిని హత్య చేశారన్న నేరారోపణపై బిలకలపూడి చినరాజు, గుళ్ళ అప్పలస్వామి అనువాదలపై ఏలూరు ప్రిన్సిపల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు విచారణకు వచ్చింది. అప్పటికే శవ పరీక్ష కూడా జరిగింది.

కాని విజయవాడ పోలీసులు బిలకలపూడి సావిత్రిని విచారణకు ముందు రోజున ఇక్కడకు తీసుకొని వచ్చారు,

ముద్దాయిలు, ప్యాసిక్యూషన్ సాక్షులు ఆమెను గుర్తుపట్టారు పోలీసులు కేసు పెట్టినుండి తీసివేయుటకు అనుమతి పొందారు ముద్దాయిలను వదిలారు కాని పోలీసులు మళ్ళీ కస్టడీలోకి తీసుకున్నారు. (మ. వి.)

పశ్చిమ జర్మనీ రక్షణ: అమెరికా దృఢదీక్ష

రష్యా బెదరింపులకు లొంగబోమని విదేశాంగ మంత్రి రస్క్ వివరణ

వాషింగ్టన్, జూన్ 22

పశ్చిమ జర్మనీ యెడ తనవిద్యుక్త ధర్మ నిర్వహణలో అమెరికా వెనుకాడ బోదని విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నిన్న పునరుద్ఘాటించారు.

ఏకపక్ష చర్యల ద్వారా బెర్లిన్‌లో పశ్చిమ రాజ్యాల హక్కులను రష్యన్లు తొలగించి వేయజాలరని పేర్కొన్నారు.

పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ రస్క్ పై విషయాన్ని స్పష్టపరిచారు.

ఈ సంవత్సరాంతంలోగా తూర్పు జర్మనితో రష్యా సంధి చేసుకొంటుందని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ గావించిన ప్రకటనను అంత్య సందేశంగా పరిగణిస్తారా అన్న ప్రశ్నకు "జటిలమైన పరిస్థితిని ఒక్క తేలిక మాటలో వర్ణించలేను" అన్నారు. అణ్వాయుధ పరీక్షల నిషేధంపై జెనీవా చర్చలను అమెరికా కొనసాగిస్తుందన్నారు. ఐతే భూగర్భంలో అణ్వాయుధ పరీక్షలు కొనసాగించే విషయమై రస్క్ మౌనం వహించారు అమెరికా యీ పరీక్షలు తిరిగి ప్రారంభించేట్లయితే, రష్యాగూడా తిరిగి ప్రారంభిస్తుందని మొన్నటి క్రుశ్చేవ్ హెచ్చరించాడు సోవియట్ నాయకుల సైనికతత్వపూరిత ప్రసంగాలను పేర్కొని అవి పరిస్థితిని మరింత క్లిష్టపరచగలవన్నారు.

పశ్చిమ జర్మనీయెడ తమ బాధ్యతలను, ధర్మాలను అమెరికా, ఇతర పాశ్చాత్య మిత్రదేశాలు తప్పక నిర్వర్తించ గలవన్నారు.

రష్యా సూచించినట్లు అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధం సమస్యను నిరాయుధీకరణ చర్చలతో ముడివేయటం తనకు సమ్మతం కాదని రస్క్ అన్నారు. ఈ విషయాలలో సోవియట్ తృప్తత్వ అసహాయ విధానం చక్కగమనాన్ని మందగింపచేసిందని రస్క్ ఆరోపించారు.

నగరంలో నేడు

నల్లకుంటలోని శ్రీ వివేకానంద విద్యాసంఘంవారి ఉన్నతపాఠశాలలో సాయంకాలం 6:30 గంటలకు గుంటూరుకు చెందిన శ్రీ మల్లాచంద్రశేఖర్‌శాస్త్రి "విరాట పర్వం" అనే అంశంపై ప్రసంగిస్తారు. శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులవారు పాల్గొనుతారు.

నిర్బంధం పేరుతో పంతుళ్ళ పొట్ట కొడతారు

అడోనిలోగూడెం, జూన్ 23

అరు-పదకొండు సంవత్సరాల మధ్యగల వయసు పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపకుండా పబ్లిక్ పాఠశాలలకే పంపాలని ప్రాథమిక విద్యా నిర్బంధత్వాలలో ఇక్కడి వ్యాపారం చేస్తున్నారు.

పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తూ ఇంటివద్దన నెలనెలా జీతంపైన ప్రయివేటు చెల్లింపులకు అవకాశ ఉన్నప్పుడు అన్నతకిలగిన ఏ ప్రయివేటు పాఠశాలలో నూ పనిచేయకుండా ప్రయివేటు చెప్పుకునే ఉపాధ్యాయులకు విరుద్ధమైన ఈ వ్యాపారానికి ప్రజలు అళ్ళుపోతున్నారు.

(స్వ. వి)

ఒరిస్సా శాసనసభ తొలిసమావేశం

భువనేశ్వర్, జూన్ 23

ఒరిస్సాశాసనసభసమావేశం జూన్ 26, 28 30 తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశంలోనే కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు.

శాసనసభ్యుడు శ్రీ లింగరాజీను గవర్నర్ సభ్యులచేత ప్రమాణస్వీకరంచేయించటానికి నియమించినట్లు రాజభవన్‌నుంచి వెలువడినప్రకటన తెలుపుతున్నది.

గుంటూరు లూథరన్ హైస్కూలు వ్యవహారం

:(o):

భవన తాళాలు బ్రద్దలుకొట్టి ప్రవేశ పరీక్షలు జరిపించిన వైనం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 23

లూథరన్ బహుళార్థ సాధకోన్నత పాఠశాల తాళాలు బ్రద్దలుకొట్టి 6వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు జరపవలసిన విచిత్ర పరిస్థితి ఒకటి ఇక్కడ ఏర్పడింది.

230 మంది విద్యార్థులు యీ పరీక్షకు హాజరైనారు వీరితలిదండ్రులు కూడా ఈ సందర్భంలో హాజరైనారు. ఆ పాఠశాల హెడ్మాస్టరు శ్రీ డి జే. రత్నంకు పాఠశాల నిర్వాహక అధికారులకు ఏర్పడిన వివాదం మూలంగా పాఠశాలనుమూసివేశారు. లూథరన్‌వర్చి ఈ పాఠశాలను నిర్వహిస్తున్నది.

ఈ సంఘటన వల ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి మూలంగా అధికారులు 144 వ సెక్షన్ జారీచేశారు. పాఠశాల భవనం చుట్టూ పోలీసులు కావలాతీస్తున్నారు,

పాఠశాలనిర్వహణకు సంబంధించిన పలాంటి ఉత్తరువులు ఇవ్వకూడదని ఏప్రిల్ 21 న జిల్లా మునిసిఫ్ సీ ఆర్డరు ఇచ్చారు. నిర్వహణ అధికారులకు వ్యతిరేకంగా ఉన్నవారు పెట్టుకొన్న దరఖాస్తుపై ఈ ఆర్డరు ఇచ్చారు.

నిర్వాహణ అధికారులు హైకోర్టుకు అపీల్ చేసుకోగా క్రింది కోర్టు ఉత్తరువులను రద్దు చేస్తూ తీర్పునిచ్చారు.

హెడ్మాస్టర్ సస్పెన్షన్

అప్పుడు నిర్వాహణ అధికారులు హెడ్మాస్టరును ఉద్యోగం నుంచి సస్పెండు చేశారు. తాలా మునిసిఫ్ ఉత్తరువులను రద్దుచేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తరువులపై నిర్వాహణ అధికారుల వ్యతిరేక వర్గం వారు మరొక దరఖాస్తు పెటుకొన్నారు. హైకోర్టు ఉత్తరువు ప్రజల శ్రేయస్సుకే విరుద్ధంగా ఉన్నదని వారి దరఖాస్తులో విజ్ఞప్తి చేసుకొన్నారు.

దీనిపై తామిచ్చిన ఉత్తరువులను అమలు చేయవద్దని హైకోర్టు వర్చి అధికారులకు ఉత్తరువులు పంపించింది.

పాఠశాలకు సంబంధించిన కొన్ని పత్రాలు కనిపించటం లేదని, పరీక్షల సందర్భంలో దుండగీండ్ర జోక్యం లేకుండా ఉండేందుకు 144 వ సెక్షన్ జారీ చేయాలని హెడ్మాస్టరు పోలీసు అధికారులను కోరారు.

ఈ ఉత్తరువు విస్తరణంతో టి హెడ్మాస్టరు తాళాలు బ్రద్దలు కొట్టి పరీక్షలు జరిపించారు.

రష్యాలో 49 మంది కమ్యూనిస్టు జిల్లా కార్యదర్శుల బర్తరఫ్

:(o):

5 లక్షలమంది పార్టికార్యకర్తల ప్రదర్శనపై తీవ్ర నిగా

బెర్లిన్, జూన్ 23

రష్యాలో గత కొలది మాసాలలో 49 మంది కమ్యూనిస్టు జిల్లా కార్యదర్శులను బరతరఫ్ చేశారు. పారికొత్త కార్యక్రమంక్రింద 5 లక్షల మంది కార్యకర్తలను తిప్పసిగాలోళ ఉంచారు.

రష్యాలో మరొకసారి పారి శాళనం ప్రారంభమైంది. నమ్మదానికి వీలుకాని వారి సందర్శిని ఏరి పారేయడం ప్రారంభించినట్లు ఇక్కడికి అందినవార్తలవల్ల తెలుస్తోంది.

గత కొన్ని మాసాలనుంచీ పందలాది ప్రముఖులను తొలగించి వేశారు వారి సానంలో యువకులకు నాయకత్వం వహించమింపచేశారు.

మాసం, ప్రభుత్వవ్యతిరేక చర్యలు వ్యవసాయోత్పత్తి లక్ష్యాలను తారుమారు చేయడం మొదలైన నేరాలకు వీరిని ప్రత్యేక న్యాయస్థానాలలో విచారించారు.

పీలకలనుంది పారిశ్రామికాధికారులను రేడు పడకొతపోకు పరీక్షిస్తున్నారు

ఇంతవరకు 49 జిల్లా కార్యదర్శులను బరతరఫ్ చేశారు లిథువేనియా ఎస్తోనియా, కజకస్తాన్ పాటిల కార్యదర్శుల బాధ్యతలు నిరక్షరం చేసిన ఆరోపణలు చేశారు. వ్యవసాయ లిక్కలను తారుమారు చేసినందుకు టర్కి మెనిస్తాన్‌లో ముగ్గురు మంత్రులను బర్తరఫ్ చేశారు.

ఉక్రెయిన్, కజకిస్తాన్ కార్యదర్శులను. ప్రధానిని తొలగించారు కేంద్రకార్యవర్గ సభ్యులనుఅనేకమందిని కూడా తొలగించివేశారు.

జులైలో మళ్ళీ మిడతలు

లండన్, జూన్ 23

త్రూర్పు ఆఫ్రికా, అరేబియా పీటి పరిసర దేశాలలో మిడతల దండులు ఇంకా విజృంభిస్తూనే ఉన్నాయి పశ్చిమ ఆఫ్రికా, భారత దేశం పాకిస్తాన్‌లకు మాత్రం యీ బెడద లేదని. ఎడారి మిడతల సమాచార కేంద్రం చెప్పి ప్రకటించింది.

ఉత్తర రొడీషియా నుంచి ఉగండాలోకి యీ దండులు వ్యాపించే ప్రమాద మున్నది. అక్కడి నుంచి భారత దేశంలోకి, పాకిస్తాన్‌లోకి కూడా యివి ప్రాకిపోయే ప్రమాదం కనిపిస్తున్నది

జులైనుంచి సూడాన్‌లోను, దక్షిణ అరేబియా ద్వీపకల్పంలోనూ మిడతలు ప్రబలవిస్తాయనీ, పశ్చిమ సోవియట్ రిపబ్లిక్‌లోను, కెన్యాలోను, పాకిస్తాన్, భారత దేశాలలోను కూడా ఇవి ప్రబలించే అవకాశాలున్నాయని యీ ప్రకటనలో అన్నారు.

జులైలో సోమాలి రిపబ్లిక్, ఎథియోపియా, సౌదీ అరేబియా, కువైట్ జోర్డాన్, ఇరాక్, ఇరాన్‌లలో చిన్న మిడతలు కనిపించి ప్రమాదమున్నదని హెచ్చరించారు,

రోడ్డురవాణా సంస్థ

అలవెన్సు రు. 10 లు పెంచాలని అభ్యర్థన

కరీంనగర్, జూన్, 23

నూతన వేతన, అలవెన్సులను రద్దు పరచి, పాత స్కేలు అలవెన్సులో రు 10 పెంచవలసిందిగా కోరిన కేంద్ర సంఘం కోరికను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థోద్యోగుల కార్యదర్శి శ్రీ కృష్ణప్రసాద్ ఇక్కడ సమావేశంలో తెలిపారు.

ఈ రవాణా సంస్థల్ల ప్రభుత్వానికి 1960-61 వ సంవత్సరంలో 58 2 లక్షలు లాభం వచ్చిందనీ, భవిష్యత్తులో పెంపుదలకు తమ కోరిక సమంజసమైనదని, ఆ పనివారందరూ కలసి కట్టుగా వ్యవహరించాలనీ శ్రీ కృష్ణ ప్రసాద్ అన్నారు.

ఈ సమావేశానికి సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. ఖలీల్ అధ్యక్షత వహించారు.

4వ సంయుక్త వారం!

సింధూర్ పిలిమ్స్ వారి

ఎవరు దొంగ? (తెలుగు)

బి సరోజాదేవి, ఉదయకుమార్, వీరప్ప

ప్రభాత్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్

3 ఆటల : 2.30, 6.00, 9.30.

— ఉదయ శ్రీ రిలీజ్ —

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు నెం: 4. టి ఎస్ /సి సి-2 తేదీ: 15-6-61

ఈ దిగువ పనులు చేయటానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన, లేదా కేంద్ర ప్రభుత్వానికి ఇతర రాష్ట్రాలకు చెందిన ఎ మరియు బి తరగతి కంట్రాక్టరనుంచి నాగార్జున సాగర్ డాం, విజయపురి ఉత్తరం, స్కోర్స్ డివిజన్ ఇంజనీర్ సీలు వేసిన టెండర్లను 10.7.61 సాయంకాలం 4 గంటలలోగా సమర్పించ వలసినదిగా కోరుచున్నారు టెండరు అదే రోజు సాయంకాలం 4 15 గంటలకు తెరుస్తారు.

టెండర్ షెడ్యూళ్ళు, ఇతర వివరాలు ఆయన కార్యాలయం నుంచి అరనులు పనిచేసే వేళలలో వ్యక్తి పెట్టుకు రు 2 04 చెల్లించి 28-6-61 నుంచి 8-7-61 వరకు పొందవచ్చును

క్రమ సంఖ్య	పని పేరు	దరావతు మొత్తం	పనిపూర్తిచేయ పట్టువ్యవధి
1.	మూడవ లోయర్ కృష్ణ సిమెంట్ రోడ్డు ద్వారా విజయపురికి సిమెంటు చేరవేయటం వరుసు నింపుకొనటం, దింపటం మొదలగు పనులతో సహా	రు 960/-	ఆరు నెలలు

టెండరు నోటీసు

1. తే. 1-10-1961 లగాయతు 2 సంవత్సరముల పర్యంతం ఆంధ్ర ప్రదేశ్ యోలోగల పురపాలక సంఘములకు మునిసిపల్ ఫారములు కాంట్రాక్టు డ్యాకుమెంటు పరతుల వ్యాకారం అచ్చువేసి నకలు చేయుటకు సీలు వేసిన టెండర్లు 15-7-61 సాయంత్రము 4 గం. వరకు యీ క్రింది సంతకము చేసినవారికి చేరేలాగున పంపవలయును.

2. ప్రతి టెండరుతోను టెండరుదారు దరావత్తుకుగాను 250 రూపాయలకు ట్రెజరీ రసీదుగాని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా రసీదుగాని జతపరచి పంపవలయును. అలాగులేని టెండర్లు స్వీకరింపబడవు.

3. కాంట్రాకు డాక్యుమెంట్లున్నూ, అచ్చువేయవలసిన నమూనా ఫారముల పుస్తకములున్నూ, యీ క్రింది సంతకము చేసినవారి కార్యాలయములో 10-30 గంటల నుండి 5 గంటలవరకు పనిచేయు దినములలో ఏరోజైనా చూడవచ్చును.

4. టెండరుదారు, ఫారముల పుస్తకమైన యొకల ప్రతియొక్క పుస్తకమునకున్నూ, విడిఫారములైన ప్రతి సంద ఫారములకున్నూ రేట్లు ఇవ్వవలయును. నదరు రేట్లు ఫారముల పుస్తకములను కుటుట, బైండింగు చేయుట మొదలుగాగల ఛార్జీలు అన్నిటితో కలసి యుండవలయును ప్రారంభములోగాని తరువాతగాని ఫారములలోని విషయము సెట్టుచేసి నిలుపయుంచుటకు అవసరపురేట్లు కోరరాదు. ప్యాకింగుచేసి పంపుటకు ఛార్జీలు ప్రత్యేకముగ ఉదహరించవలయును.

5 టెండరు అంగీకరించు అధికారము గవర్నమెంటు. ఆరోగ్యవసతి పురపాలకసంఘ శాఖవారి యందుండును. టెండరు అంగీకరింపబడినట్లు నోటీసులిచ్చిన వారము రోజులలోపల అంగీకరింపబడిన టెండరువారు కాంట్రాక్టుకు నిబంధనలను సక్రమముగా జరుపుటకు కాంట్రాక్టుకు సెక్యూరిటీ క్రింద కోరిన ప్రకారం అర్హరు చేయబడిన పదిహేలు వందల రూపాయలు విలువగల గవర్నమెంటు ప్రామిసరీ నోట్లను డిపాజిటుచేసి అవసరమగు కాంట్రాక్టు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. తరువాత వెంటనే సదరు మునిసిపాలిటీలు పంపే ఇండెంట్లు ప్రకారము నష్టయి చేయుటకు తగు ఏర్పాటు చేయవలయును.

6 అందచేయబడిన మీయొక్క టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు కారణములు చెప్పబడవు.

ఎగ్జామినర్ ఆఫ్ లోకల్ ఫండ్ ఎకౌంట్స్,
ఆంధ్రప్రదేశ్, 6-1-90, సెఫావాడ,
హైదరాబాద్ — 22

నేడే చూడండి! నేడే చూడండి!!

భక్తిరస ప్రధానమైన పౌరాణిక చిత్రం

శ్రీ గాయత్రీ ఫిలిమ్స్ వారి

శ్రీకృష్ణ కుచేల



రఘురామయ్య, సి. ఎస్. ఆర్, ముక్కామల, కన్నాంబ, పద్మనాభం, రాజశ్రీ, మోహన.

దర్శకత్వం చిత్రపు నారాయణమూర్తి బి.వి., సంగీతం ఘంటసాల

సాగర్ - హైదరాబాద్ | అలంకార్ - సికిందరాబాద్ | రామా - వరంగల్

ఆటల సమయాలు : 2-30 • 6 00 • 9-30

— జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —